News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :293 | ఖమ్మం | శనివారం, డిసెంబర్ 7, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తప్పు చేస్తే ప్రొటోకాల్స్ ఉండవ్

- ప్రజాప్రతినిధులైనా అదే నిబంధన
- నేరగాళ్లు భయపడేలా పోలీసింగ్ చేయాలి
- బాధితులతో మాత్రమే ఫ్రెండ్లీగా ఉండాలి..
- ఈ ప్రభుత్వంలో పోలీసులకు స్వేఛ్ఛ ఉంటుంది
- హెూంగార్డుల రోజువారీ వేతనం రూ.1000కి పెంపు
- ప్రమాదవశాత్తూ చనిపోతే రూ. 5 లక్షల పరిహారం
- సైబర్‌నేరాలు, డ్రగ్స్ కేసులకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు
- పోలీసుశాఖ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి



ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరగాళ్లకు కాదని.. బాధితులతో మాత్రమే ఫ్రెండ్లీగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. నేరగాళ్లు భయపడేలా పోలీసింగ్ చేయాలని ఆదేశించారు. కబ్జాకోర్లు, ఖూనీకోర్లకు మర్యాద ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ప్రజాప్రతినిధులైనా తప్పు చేస్తే ప్రొటోకాల్స్, హెూదా వర్తించవని గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని హెచ్‌ఎండీఏ మైదానంలో హెూంశాఖ శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో సీఎం మాట్లాడారు. 'సమాజంలో అత్యంత ఎక్కువగా కష్టపడేది, అందరికంటే ఎక్కువ విమర్శలు ఎదుర్కొనేది పోలీసులే. కొద్దిమంది పోలీసుల తీరు మొత్తం శాఖపై విమర్శలకు కారణమవుతోంది. ఈ ప్రభుత్వంలో మీకు స్వేచ్ఛ ఉంటుంది. రాజకీయ ఒత్తిళ్లు ఉండవు. ప్రజాస్వామ్యాన్ని, బాధితులను కాపాడేందుకు దీన్ని వినియోగించాలి. ఎవరైనా ఠాణాలకు వచ్చి డాబు, దర్పం ప్రదర్శిస్తే కఠినంగా వ్యవహరించండి. అలాంటివారిని

వివరాలు 2లో..

### తెలంగాణ తల్లి కొత్త విగ్రహం ప్రత్యేకతలివే:

- ఆకుపచ్చని చీర
- ఎడమ చేతిలో వరి కంకి, మొక్కజొన్న కంకి, సజ్జ కంకి
- మెడలో తెలంగాణ పల్లె ఆడపడుచులు ధరించే తీగ
- చేతికి ఆకుపచ్చ గాజులు
- బంగారు రంగు అంచు ఆకుపచ్చ చీర
- పోరాట స్ఫూర్తిని తెలిపేలా బిగించిన పిడికిళ్లు
- అభయహస్తంతో తెలంగాణకు ఆశీస్సులు
- నుదుటన ఎర్రటి కుంకుమ బొట్టు
- చెవికి కమ్మలతో తెలంగాణ తల్లి విగ్రహం

# తెలంగాణ తల్లి కొత్త రూపు!



### రాచరికపు పోకడలకు దూరం

### సెక్రటేరియట్‌లో ఆవిష్కరించనున్న సీఎం

ఆకుపచ్చ రంగు చీర,
చేతిలో మక్క,జొన్న,సజ్జ,వరి కంకులు
మెడలో ఆభరణాలుగా గుండ్లు, యెనలు, కంటె
ఉద్యమ శక్తులకు గుర్తుగా పిడికిళ్లు
సబ్బండ వర్ణాలు చేతులతో పైకెత్తినట్టుగా గద్దె

తెలంగాణ తల్లికి కొత్త రూపం.. కొత్త విగ్రహం వచ్చేసింది. తెలంగాణ ఆడబిడ్డను గుర్తు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహం. తెలంగాణ సామాన్య మహిళ రూపం ఆకట్టుకుంటుంది. ఆకు పచ్చ చీరలో దర్శనం ఇస్తుంది తెలంగాణ తల్లి. చేతికి మట్టి గాజులతో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిండుదనం తీసుకొచ్చింది తెలంగాణ తల్లి విగ్రహం.తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైన సంగతి తెలిసిందే. డిసెంబర్ 9న సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. బంగారు రంగు అంచుతో ఉన్న ఆకుపచ్చని చీర, ఎడమ చేతిలో వరి కంకి, మొక్క జొన్న కంకి, సజ్జ కంకి, చేతికి, మెడలో తీగ, ఆకుపచ్చ గాజులు, పోరాట స్ఫూర్తిని తెలిపేలా పిడికిళ్లతో తెలంగాణ తల్లి కొత్త విగ్రహం చూడ ముచ్చటగా ఉంది.

## గ్రూప్-1 రద్దు కుదరదు

### రెండు పిటిషన్లను కొట్టివేసిన సుప్రీంకోర్టు



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ 563 గ్రూప్-1 ఖాళీల భర్తీ కోసం ఈ ఏడాది ఫిబ్రవరి 19న జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని, జూన్ 9న నిర్వహించిన ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం 'కీ'లో ఉన్న తప్పులను స్వతంత్ర నిపుణుల బృందం ఖరారు చేసిన తర్వాతే మెయిన్స్

వివరాలు 2లో..

## విజయసాయిరెడ్డిపై క్రిమినల్ కేసు వేస్తా



- చంద్రబాబుకు కుల పిచ్చి ఉందన్న విజయసాయిరెడ్డి
- నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని బుద్దా వెంకన్న హెచ్చరిక
- విజయసాయిపై క్రిమినల్ కేసు వేస్తానని వ్యాఖ్య

వివరాలు 2లో..

## వడ్డీరేటు తగ్గింపునకు టమాట, బంగాళదుంప ధరలే అడ్డు

- 11వ సమీక్షలోనూ మారకుండా 6.5% వద్దే రెపో రేటు
- 2024-25 వృద్ధి అంచనా 7.2% నుంచి 6.6 శాతానికి తగ్గింపు
- ద్రవ్యోల్బణ అంచనా 4.5% నుంచి 4.8% శాతానికి పెంపు
- నగదు నిల్వల నిష్పత్తిలో అర శాతం కోత
- ఆర్‌బీఐ పరపతి విధాన సమీక్ష



' 'ద్రవ్యల్బణం అనే గుర్రానికి కళ్లెం వేయడంపైనే ఆర్‌బీఐ దృష్టంతా ఉంది. వృద్ధికి, ద్రవ్యోల్బణానికి మధ్య సమతౌల్యం ఇంకా కుదర్లేదు. జీడీపీ అంచనాల కంటే తక్కువగా 5.4 శాతానికి చేరగా.. ద్రవ్యోల్బణం 6% పైన నమోదవుతోంది. ఈ సమయంలో 'తక్షణం' స్పందించలేం. ద్రవ్యోల్బణం అందుపులోకి

వివరాలు 2లో..

# అక్రమార్కులకు స'పోర్టు'

### కొందరి కనుసన్నల్లోనే ఎగుమతులు

### ఇంకొందరి గుప్పెట్లోనే విలువైన భూములు

### కీలక శాఖల అధికారుల తందానతాన

రాష్ట్రంలో ఇన్ని పోర్టులున్నా.. కాకినాడ పోర్టులే ఎందుకు రచ్చకెక్కుతున్నాయి? అక్రమ ఎగుమతులు, అడ్డగోలు వ్యవహారాలకు అడ్డాగా ఇక్కడి జలమార్గమే ఎందుకు వేదికవుతోంది? రాష్ట్రప్రభుత్వ మారిటైం బోర్డు పర్యవేక్షణలోని పోర్టులను ప్రైవేటు వ్యక్తులు, రాజకీయ నాయకులు తమ గుప్పెట్లోకి తీసుకుని శాసించే పరిస్థితి ఎందుకొచ్చింది? ఐదేళ్ల వైకాపా పాలనలో అదుపుతప్పిన పరిస్థితులే ఇందుకు

వివరాలు 2లో..



## ఏపీకి 8 కేంద్రీయ విద్యాలయాలను కేటాయించిన కేంద్ర ప్రభుత్వం



- దేశవ్యాప్తంగా కొత్తగా 85 కేంద్రీయ విద్యాలయాలు
- కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- ఏపీలో పలు జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు
- కేంద్రం పరిధిలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలుగా కేంద్రీయ విద్యాలయాలు

వివరాలు 2లో..

## కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుంది

- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలే ఇచ్చిందని విమర్శ
- ఇప్పుడు అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్న టీపీసీసీ చీఫ్
- లక్షల కోట్లు కొల్లగొట్టిన బీఆర్ఎస్‌కు మళ్లీ అధికారం ఇస్తారా? అని ఎద్దేవా

వివరాలు 2లో..



## రేపు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం



వివరాలు 2లో..

- ఈ నెల 8న మధ్యాహ్నం 1 గంటలకు సమావేశం
- ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో భేటీ కానున్న కేసీఆర్
- సమావేశం ఉంటుందని వెల్లడించిన కేటీఆర్

## ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వబోం

- సినిమా బెనిఫిట్ షోలపై మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు
- 'పుష్ప-2' సినిమా బెనిఫిట్ షో సందర్భంగా తొక్కిసలాట
- తొక్కిసలాటలో ఒక మహిళ మృతి
- ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వబోమన్న కోమటిరెడ్డి

వివరాలు 2లో..



## నెల్లూరులో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం



- కొత్తగా 16 పార్కులను ఏర్పాటు చేస్తామన్న నారాయణ
- పార్కులను దాతలు దత్తత తీసుకోవాలని విన్నపం
- జగన్ అరాచక పాలన చేశారని మండిపాటు

వివరాలు 2లో..

# తప్పు చేస్తే ప్రొటోకాల్స్ ఉండవ్

- మొదటి పేజి తరువాయి

ఉపేక్షిస్తే మీరు చేతకానివారనే సందేశమిచ్చినట్లవుతుంది. నేరగాళ్లకు ప్రొటోకాల్స్ పాటిస్తే మీరు ఉద్యోగాలు చేయలేరు. మేం ఎంత చేసినా మీరు వ్యవహరించే తీరుతోనే ప్రభుత్వానికి పేరు వస్తుంది. మీ సమస్యలేమున్నా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకురండి. నేనూ మీకు అందుబాటులో ఉంటా.

ఆరు గ్యారంటీలతోపాటు ఏడో గ్యారంటీగా రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చే పూచీ మాది. పోలీసు సిబ్బంది ఆనాడు రాజకీయ ఒత్తిడితో విధులు నిర్వర్తించాల్సి వచ్చేది. కానీ గత ఏడాదిగా.. ఎలాంటి ఒత్తిళ్లకు, పైరవీలకు ఆస్కారం లేకుండా సమర్థతను బట్టి బాధ్యతలు అప్పగించాం. ఉన్నతాధికారులు తమ నియామకాలను టీవీల్లో చూసే తెలుసుకున్నారు. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే 15 వేల మంది పోలీసు సిబ్బందికి నియామక పత్రాలు అందజేశాం. కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఆత్మగౌరవంతో కూడుకున్నది. అందుకే పీజీలు, పీహెచ్‌డీలు చేసినవారు వస్తున్నారు.

### విద్యాసంస్థల్లో మత్తుమందులకు యాజమాన్యాలూ బాధ్యులే

సైబర్‌నేరాలు, మత్తుమందుల వంటివి పెద్ద నేరాలుగా మారిపోయాయి. పోలీసు సిబ్బందిలో బీటెక్, ఎంటెక్, పీజీ, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యావంతులను గుర్తించి, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ తరహాలో సైబర్‌నేరాలు, డ్రగ్స్ నేరాల విశ్లేషణకు వినియోగించుకోవాలి. రాబోయే రోజుల్లో సైబర్‌నేరాలు తీవ్రంగా విస్తరించే ప్రమాదం ఉంది. సైబర్ నేరస్థుల నుంచి గత ఏడాది రూ.పది కోట్లు రికవరీ చేస్తే ఈసారి రూ.వంద కోట్లు రాబట్టగలిగాం. గత పదేళ్లుగా గంజాయి, కొకైన్ వంటివి ప్రజలను పీడించాయి. అందుకే టీజీన్యాబ్‌ను బలోపేతం చేసి ప్రత్యేక పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేశాం. దీంతో రాష్ట్రంలో మత్తుమందుల విక్రేతలు భయపడుతున్నారు. విద్యాసంస్థల్లో మత్తుమందుల కేసులు వస్తే ఆయా సంస్థల యజమానులనూ బాధ్యులను చేయాలి. విద్యాసంస్థల్లో మత్తుమందుల నివారణకు యాజమాన్యాలు సుశిక్షిత సిబ్బందిని నియమించుకోవాలి. పిల్లల ప్రవర్తనలో మార్పును గుర్తించాల్సిన బాధ్యత కూడా యాజమాన్యాలపైనే ఉంది. అందుకే విద్యాసంస్థల యాజమాన్యాలను పిలిపించి చర్చించాలని పోలీసు కమిషనర్లను ఆదేశించాం. దీనికి సహకరించకపోతే కఠిన చర్యలు తప్పవు. మత్తుమందుల కేసులు నాలుగైదేళ్ల తర్వాత వీగిపోతున్నాయి. ఈ కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చూడాలి. సైబర్ నేరాల్లోనూ శిక్షల శాతం పెరగాలి. ప్రత్యేక న్యాయస్థానాలు పెట్టి ఆరు నెలల్లోనే తీర్పులు వచ్చేలా చూడాలి. దీనిపై త్వరలోనే సమీక్ష చేస్తా.

### ట్రాన్స్‌జెండర్లను జనజీవన స్రవంతిలోకి తెస్తాం

రాజధానిలో చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములను కాపాడుకోవాలి. కాలుష్యం, ట్రాఫిక్ వంటి తీవ్ర సమస్యలను పరిష్కరించాలి. ఈ అంశాలకు పోలీసులు సమయం కేటాయించాలి. ట్రాఫిక్ కూడళ్ల వద్ద సంచరించే ట్రాన్స్‌జెండర్లకు సునిశిత దృష్టి ఉంటుంది. సిగ్నల్స్ ఎప్పుడు మారుతాయో వారికి క్షుణ్నంగా తెలుసు. అందుకే ట్రాఫిక్ నియంత్రణలో వారిని సహాయకులుగా తీసుకోవాలని చెప్పా. నిర్లక్ష్యానికి గురైన ట్రాన్స్‌జెండర్లను జనజీవనస్రవంతిలోకి తెచ్చే బాధ్యత మాది. ఇప్పుడు 50 మందిని ట్రాఫిక్ విధుల్లో నియమించాం. భవిష్యత్తులో మరింత మందిని నియమిస్తాం. వారికి ఇందిరమ్మ, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తాం. ఈ ప్రభుత్వం మిమ్మల్ని ఆదుకుంటుంది. ఎవరూ ఆత్మన్యూనతకు లోనుకావద్దు. క్రమశిక్షణతో మెలుగుతూ దరఖాస్తులు చేసుకోండి’ అని ముఖ్యమంత్రి సూచించారు. విధినిర్వహణలో తీరిక లేకపోవడం వల్ల పోలీసులు తమ పిల్లల కెరీర్‌పై తగిన దృష్టి పెట్టలేరని, అందుకే పోలీసు పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీసు పాఠశాలను వచ్చే ఏడాది ప్రారంభించబోతున్నామని ఆయన తెలిపారు.

### ఎస్‌డీఆర్‌ఎఫ్ సేవలు ప్రారంభించిన సీఎం

రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్‌ఎఫ్) సేవల్ని సంబంధిత లోగోను ఆవిష్కరించి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ట్యాంక్‌బండ్ సమీపంలోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఆ విభాగానికి చెందిన వాహనాలు, బోట్లకు జెండా ఊపారు. వేడుకల సందర్భంగా పోలీసు శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అధునాతన ఆయుధాలను ఆసక్తిగా పరిశీలించి, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రత, జైళ్లు, సీఐడీ, అగ్నిమాపక, నిఘా, బాంబు విచ్ఛిన్నం, సైబర్ సెక్యూరిటీ, క్రైం ఇన్వెస్టిగేషన్, యాంటీ నార్కోటిక్స్ విభాగాల స్టాళ్లను తిలకించారు. అనంతరం సభా ప్రాంగణంలో పోలీసులు చేసిన పలు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ముందుగా పైప్, బ్రాస్ బ్యాండ్ ప్రదర్శనతో ముఖ్యమంత్రికి పోలీసుశాఖ స్వాగతం పలికింది. ఉగ్రవాద దాడులను సమర్థంగా ఎదుర్కోవడం, ప్రజలను రక్షించే తీరుపై ఆక్టోపస్ బృందం ప్రదర్శన ఆకట్టుకుంది. మాదకద్రవ్యాలు పసిగట్టడం, అనుమానిత వస్తువుల గుర్తింపుపై ‘లూసీ’, ‘రాకీ’, ‘శ్యామ్’ అనే పోలీసు జాగిలాల ప్రదర్శన కూడా ఆసక్తికరంగా సాగింది. ‘మాయ’ అనే జాగిలం తన క్యాట్‌వాక్‌తో నవ్వులు పూయించింది. హోంగార్డుల రైజింగ్‌డే సందర్భంగా.. సీఎం రేవంత్‌రెడ్డి బొనాంజా ప్రకటించారు. వారికి ప్రస్తుతమున్న రూ.921 రోజువారీ వేతనాన్ని రూ.1000కి పెంచారు. హోంగార్డులు ప్రమాదవశాత్తు చనిపోతే గతంలో నష్టపరిహారం ఉండేది కాదు. ఇప్పుడు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. వీక్లీ పరేడ్ అలవెన్స్‌ను రూ.100 నుంచి రూ.200కు పెంచారు. ప్రభుత్వోద్యోగులకు ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని జనవరి 1 నుంచి హోంగార్డులకూ వర్తింపజేస్తామని వెల్లడించారు.

# గ్రూప్-1 రద్దు కుదరదు

- మొదటి పేజి తరువాయి

నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ సట్టా శేఖర్, గంగుల దామోదర్‌రెడ్డి, ఇతరులు దాఖలు చేసిన రెండు ఎస్‌ఎల్‌పీలను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ మేరకు జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం శుక్రవారం వీటిపై విచారణ చేసింది. తెలంగాణ హైకోర్టు అక్టోబరు 18న ఇచ్చిన తీర్పుతో ఏకీభవించింది. ఈ సందర్భంగా జస్టిస్ పీఎస్ నరసింహ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో తొలుత పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది గురుకృష్ణకుమార్ వాదనలు వినిపిస్తూ... టీజీఎస్‌పీఎస్సీ జూన్ 9న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షలోని 41వ ప్రశ్నకు ఇచ్చిన ఆప్షన్లలో తప్పులున్నట్లు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఆ ప్రశ్నలో... “కింద పేర్కొన్న చట్టాలు, రూల్స్‌ని వాటిని పాస్ చేసిన సంవత్సరంతో జత చేయండి” అని చెబుతూ అందులో అటవీ సంరక్షణ చట్టం, జాతీయ హరిత ట్రైబ్యునల్ చట్టం, వన్యప్రాణుల సంరక్షణ చట్టం, హజార్డస్ వేస్ట్ మేనేజ్‌మెంట్ హ్యాండ్లింగ్ అండ్ ట్రాన్స్‌బౌండరీ మూవ్‌మెంట్ ఫస్ట్ అమెండ్‌మెంట్ రూల్స్ గురించి ఇచ్చారని పేర్కొన్నారు. అప్పుడు జస్టిస్ పీఎస్‌నరసింహ జోక్యం చేసుకుంటూ “ఈ పరీక్షలో నేనైతే కచ్చితంగా ఫెయిల్ అవుతా” అని నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఈ ప్రశ్నల ద్వారా మనుషుల జ్ఞాపకశక్తిని పరీక్షించాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. వీటిని మొదట మీపైనే పరీక్షిస్తానని పేర్కొంటూ గ్రీన్ ట్రైబ్యునల్ యాక్ట్ ఏ సంవత్సరంలో పాస్ చేశారో చెప్పండని టీజీఎస్‌పీఎస్సీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డిని అడిగారు. ఆయన స్పందిస్తూ తాను మొత్తం 13 ప్రశ్నలను చూశానని, అందులో ఒక్కదానికి మాత్రమే సమాధానం తెలుసని నవ్వుతూ బదులిచ్చారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం ఎప్పుడు పాసైందని జస్టిస్ నరసింహ మరో ప్రశ్న సంధించగా... పిటిషనర్ తరఫు న్యాయవాది 1972 అని చెప్పారు. అయితే, హజార్డస్‌వేస్ట్ అమెండ్‌మెంట్ రూల్స్ ఏ సంవత్సరం వచ్చాయని ప్రశ్నిస్తూ ఇచ్చిన ఆప్షన్లలో సరైన సమాధానం లేదన్నారు. అందుకు జస్టిస్ పీఎస్‌నరసింహ స్పందిస్తూ “భారతీయ సమాజంగా మనం పరీక్ష ప్రక్రియను తప్పుల్లేకుండా తీర్చిదిద్దామా” అని ప్రశ్నించారు.

### మానవ తప్పిదం అనివార్యం –జస్టిస్ నరసింహ

మనలో మానవ తప్పిదం అనివార్యమని, కృత్రిమమేధకు, మనకు మధ్య ఉన్న స్పష్టమైన తేడా అదేనని జస్టిస్ పీఎస్‌నరసింహ అభిప్రాయపడ్డారు. “నేను నిన్న పాటలను కూర్చే ఓ సంగీత దర్శకుడితో కూర్చున్నా. ఆయన పిల్లనగ్రోవి వాయిస్తున్నప్పుడు బీట్, ఇతర రిథమ్స్‌ను అందించాలని తన పక్కనున్న వారిని కాకుండా సాఫ్ట్‌వేర్‌ను అడిగారు. అది బీట్, రిథమ్‌ను కచ్చితత్వంతో అందించింది. దాంతో సంగీత దర్శకుడు అందులో హ్యూమనైజేషన్‌ను యాడ్ చేయాలని సూచించారు. అప్పుడు కృత్రిమమేధ సాఫ్ట్‌వేర్ మనుషులు చేసినట్లుగానే ఒకచోట బీట్ తప్పు పోయినట్లు, మరోచోట ఎవరో దగ్గినట్లు చూపించే ప్రయత్నం చేసింది. దాన్ని చూసి మన దుర్బలతలు, మనం చేసిన పొరపాట్లను బట్టే మనిషి జీవితాలను నిర్వచిస్తున్నారు తప్పితే మనలో ఉన్న పరిపూర్ణతను బట్టికాదని నాకు అంతిమంగా అనిపించింది” అని జస్టిస్ పీఎస్‌నరసింహ విచారం వ్యక్తంచేశారు. ఇదివరకు రాజస్థాన్ జ్యుడిషియల్ ఆఫీసర్స్ పరీక్ష 11, 12 సార్లు వాయిదా పడిందని, అప్పట్లో దానికోసం జారీచేసిన ప్రతి నోటిఫికేషన్‌ను సవాల్ చేయడమే అందుకు కారణమని ఉదహరించారు. వ్యక్తిగత అంశాల కంటే ఉద్యోగకల్పనకు సంబంధించిన అంశాలకే రక్షణ కల్పించాల్సి ఉంటుందని అభిప్రాయపడుతూ గ్రూప్-1 పరీక్షలను సవాల్ చేస్తూ దాఖలైన రెండు పిటిషన్లను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించారు.

# వడ్డీరేటు తగ్గింపునకు టమాట, బంగాళదుంప ధరలే అడ్డు

- మొదటి పేజి తరువాయి

వచ్చిందని తెలిసిన తర్వాతే రేట్ల కోత ఉంటుంది.”

### ఆర్‌బీఐ గవర్నర్ శక్తి కాంత దాస్

ముంబయి: వడ్డీ రేట్ల కోత ఆశలపై టమాట, బంగాళదుంప ధరలు నీళ్లు చల్లాయి. 2023 నవంబరుతో పోలిస్తే వీటి ధరలు వరుసగా 35%, 50% పెరిగిన ఫలితంగా.. ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ఠానికి చేరడంతో, రెపో రేటును యథాతథంగా 6.5% వద్దే ఉంచుతున్నట్లు శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించింది. ఇలా మార్పు లేకుండా చేయడం వరుసగా ఇది 11వ సమీక్ష కావడం గమనార్హం. నెమ్మదిస్తున్న ఆర్థికానికి ఊతమిచ్చేలా, వ్యవస్థలో మరింత ద్రవ్యలభ్యత ఉండేలా చూసేందుకు నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్‌ఆర్)ని కోత వేసింది. తద్వారా బ్యాంకులు ఆర్‌బీఐ వద్ద ఉంచాల్సిన నిధులు తగ్గి అధిక రుణాలు ఇవ్వడానికి వీలవుతుంది. ఈనెల 4 నుంచి నిర్వహించిన పరపతి విధాన సమావేశం(ఎమ్‌పీసీ)లో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ శుక్రవారం వెల్లడించారు.

### ప్రభావం చూపిన అంశాలు

ద్రవ్యోల్బణ ఒత్తిడి.. జులై-సెప్టెంబరు జీడీపీ వృద్ధి ఏడు త్రైమాసికాల కనిష్ఠమైన 5.4 శాతానికి పరిమితం కావడం.. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ 84ను మించడం ఈ సమీక్షకు కీలకమయ్యాయి. రెపో రేటు (బ్యాంకుదలకిచ్చే రుణాలపై ఆర్‌బీఐ వసూలు చేసే వడ్డీ రేటు)ను 6.5 శాతం వద్దే ఉంచాలని ఎమ్‌పీసీలోని ఆరుగురిలో నలుగురు సభ్యులు ఓటు వేశారు. బయటి సభ్యులైన నగేశ్ కుమార్, రామ్ సింగ్ మాత్రం 0.25% కోతకు సిఫారసు చేశారు.

### సీఆర్‌ఆర్ తగ్గింపుతో వ్యవస్థలోకి రూ.1.16 లక్షల కోట్లు

సీఆర్‌ఆర్‌ను అర శాతం(0.5%) కోత వేసి 4 శాతానికి పరిమితం చేస్తున్నారు. ఈనెల 14న 0.25%, 28న మరో 0.25% మేర దీనిని అమలు చేస్తారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.16 లక్షల కోట్లు అందుబాటులోకి వస్తాయి. స్వల్పకాల వడ్డీ రేట్లు తగ్గేందుకు, నిధుల కోసం డిపాజిట్ రేట్లు పెంచే ఒత్తిడి నుంచి బ్యాంకులు బయట పడేందుకు అవకాశం ఏర్పడుతుంది. 2022 ఏప్రిల్‌లో సీఆర్‌ఆర్‌ను ఆర్‌బీఐ పెంచింది.

### వృద్ధి, ద్రవ్యోల్బణ అంచనాల్లో మార్పులు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) వృద్ధి అంచనాల్లో ఆర్‌బీఐ కోత వేసింది. అంతక్రితం అంచనా 7.2% కాగా.. తాజాగా 6.6 శాతానికి సవరించింది. ద్రవ్యోల్బణ అంచనాలను మాత్రం 4.5% నుంచి 4.8 శాతానికి పెంచింది. ఆర్‌బీఐ లక్ష్యం 4 శాతమే. అక్టోబరులో రిటైల్ ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ఠమైన 6.21 శాతానికి చేరడంతో, వడ్డీరేట్ల తగ్గింపునకు ఆర్‌బీఐ సుముఖత చూపలేదు. ఆహార ద్రవ్యోల్బణంపై ఒత్తిడి తగ్గడానికి రబీ సీజను కీలకమని గవర్నర్ పేర్కొన్నారు. ఖరీఫ్ దిగుబడులు రికార్డు స్థాయిలో ఉంటాయనే అంచనాల వల్ల బియ్యం, కంది పప్పు ధరలు తగ్గొచ్చని అంచనా వేశారు.

### డాలర్‌కు దూరంగా వెళ్లం: దాస్

అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీల విషయంలో డాలరుకు దూరంగా వెళ్లే (డీ డాలరైజేషన్) ప్రణాళికలేవీ లేవని ఆర్‌బీఐ గవర్నర్ స్పష్టం చేశారు. అమెరికా కరెన్సీ అయిన డాలరుకు దూరంగా వెళ్లాలని భావిస్తే బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) దేశాలపై 100% సుంక్సా%ఱ% విధిస్తామని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిస్తున్న నేపథ్యంలో దాస్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు.

### యూపీఐ ద్వారా ఎస్‌ఎఫ్‌బీ రుణాలూ

ముందుగా ఆమోదించిన రుణాలను తమ వినియోగదార్లకు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎస్‌ఎఫ్‌బీ)లు యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా అందించడానికి ఆర్‌బీఐ అనుమతి ఇచ్చింది. 2023 సెప్టెంబరులో ఇందుకు వాణిజ్య బ్యాంకులకు ఆమోదం ఇచ్చినా, చెల్లింపుల బ్యాంకులు, ఎస్‌ఎఫ్‌బీలు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు అనుమతి ఇవ్వలేదు. తాజాగా ఎస్‌ఎఫ్‌బీలకు అనుమతినిచ్చారు. ఇందుకు మార్గదర్శకాలను త్వరలో జారీ చేస్తారు.

# వడ్డీరేటు తగ్గింపునకు టమాట, బంగాళదుంప ధరలే అడ్డు

- మొదటి పేజి తరువాయి

కారణం. పర్యవేక్షించాల్సిన కీలక శాఖలు కాసులకు కక్కుర్తి పడడంతో.. బరితెగించిన నేతలు అక్రమాలకు పచ్చజెండా ఊపారు. విదేశాలకు బియ్యం ఎగుమతుల ముసుగులో పేదల నోటిదగ్గర కూడు లాక్కుని రూ.వేల కోట్లు ఆర్జిస్తున్నారు. వైకాపా పాలనలో ఆడిందే ఆటలా సాగిన అక్రమాలు.. ఇప్పుడూ అలాగే కొనసాగుతున్నాయి. దీంతో అక్రమాలకు స‘పోర్టు’ ఇస్తున్న తెరవెనుక అదృశ్య శక్తులు ఎవరు..? ప్రభుత్వం మారినా హెచ్చరికలే తప్ప చర్యలకు అడుగులు ఎందుకు పడడం లేదన్న చర్చ నడుస్తోంది.

### హద్దులు దాటిన అక్రమం

పౌరసరఫరాల వ్యవస్థలో క్షేత్రస్థాయి లోపాలు కొందరికి ఆదాయవనరుగా మారాయి. ప్రభుత్వం కేజీ బియ్యానికి రూ.43.50 వెచ్చించి పేదలకు పంపిణీ చేయాలని చెబుతుంటే.. తూకం, పంపిణీలో లోపాలతో కొంత, ఊరూవాడా ముఠాలతో మరికొంత సేకరిస్తున్నారు. లబ్ధిదారుల నుంచి కేజీ రూ.10కి కొనే ఈ బియ్యాన్ని మిల్లుల్లో పాలిష్ చేయించి.. పోర్టుల ద్వారా విదేశాలకు తరలిస్తూ దండిగా ఆర్జిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన శాఖలు చూసీచూడనట్లు వదిలేయడం, రాజకీయదన్ను దండిగా ఉండడంతో రాష్ట్రం నలుమూలల నుంచి కాకినాడకు అక్రమ నిల్వలు చేరుకుంటున్నాయి. పోర్టు, కస్టమ్స్, మెరైన్, పౌరసరఫరాలు, పన్నుల శాఖ, రవాణా, పోలీసులు.. ఇలా అందరి తనిఖీలు సవ్యంగానే ఉన్నట్లు చెబుతున్నా.. అక్రమ నిల్వలు ఇన్ని వ్యవస్థలు దాటి పోర్టులోకి ఎలా చేరుతున్నాయన్న ప్రశ్నకు సమాధానం లేదు. లంచాల వ్యవహారంలో కాకినాడ పోర్టులోని కస్టమ్స్ కార్యాలయ ఉద్యోగులు ఈ ఏడాది అక్టోబరు 5న సీబీఐకి చిక్కారు. పోర్టు కార్యకలాపాలను పర్యవేక్షించాల్సిన కొన్ని శాఖల్లో అవినీతి తారస్థాయిలో ఉన్నా ప్రక్షాళన దిశగా చర్యల్లేకపోవడంతో అక్రమాలు ఆగడంలేదు.

### పైరవీలతో పాగా..

వైకాపా అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టేసి.. ఇతర పోర్టుల అభివృద్ధికి నిధుల వెతుకులాటలో కాకినాడ యాంకరేజి పోర్టుకు చెందిన 337.63 ఎకరాల భూమిని రూ.1,500 కోట్లకు 2022లో తాకట్టు పెట్టారు. మరికొంత పోర్టు భూమిని కొందరు నాయకులు ఆక్రమించారు. పోర్టు పరిధిలో షిప్పింగ్ సంస్థలు, సరకు నిల్వ కేంద్రాలు నిర్వహించే లీజుదారులు పోర్టుకు లీజును సరిగా చెల్లించకపోవడంతో బకాయిలు రూ.కోట్లలో పేరుకుపోయాయి. ం

రాజకీయ అండతో.. లీజుకు తీసుకున్న విస్తీర్ణానికి మించి భూమి ఆక్రమించి అనధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. పోర్టుల్లో అక్రమాలకు తావివ్వకుండా పర్యవేక్షించాల్సిన కొన్ని శాఖల అధికారులు ఇక్కడ బినామీలతో వ్యాపార భాగస్వాములు అవుతున్నారు. అక్రమాలన్నింటికీ పోర్టు అధికారులే ఊతమిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పోర్టులో లోడింగ్, అన్‌లోడింగ్ జరిగే జెట్టీని ఆక్రమించి కార్యకలాపాలు సాగిస్తున్నారని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఇటీవల ఆరోపించారు. ప్రైవేటు పోర్టులో అధికశాతం వాటా ఓ సంస్థకు జగన్ ప్రభుత్వం కట్టబెట్టిందని తాజాగా మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. పైరవీలు, పెత్తనాలు, అక్రమ వ్యవహారాల నిగ్గుతేల్చాలంటే ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించాల్సిందేనన్న వాదన వినిపిస్తోంది.

## ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వబోం

స్టార్ హీరోల సినిమాల బెనిఫిట్ షోలు వేసుకోవడానికి ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు అనుమతులు ఇస్తుండటం తెలిసిందే. అల్లు అర్జున్ తాజా చిత్రం ‘పుష్ప-2’ కు కూడా ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు బెనిఫిట్ షోలకు అనుమతులు ఇచ్చాయి. అయితే, హైదరాబాద్ సంధ్యా థియేటర్ వద్ద బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇకపై ఏ సినిమాకు కూడా బెనిఫిట్ షోకు అనుమతులు ఇవ్వబోమని ఆయన చెప్పారు. నగరంలో బెనిఫిట్ షోలు వేయడం వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని కోమటిరెడ్డి అన్నారు. కుటుంబంతో కలిసి సరదాగా సినిమా చూసేందుకు వచ్చినవారు తమ కుటుంబ సభ్యురాలిని కోల్పోవడం తనను ఎంతో బాధించిందని చెప్పారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో ఉన్న సంధ్య థియేటర్ లో కుటుంబంతో కలిసి సినిమా చూసేందుకు అల్లు అర్జున్ వచ్చారు. దిల్ సుఖ్ నగర్ కు చెందిన రేవతి (39), ఆమె భర్త భాస్కర్, పిల్లలు శ్రీతేజ్, శాన్వికలు కూడా సినిమా చూసేందుకు వచ్చారు. బన్నీ వచ్చిన సమయంలో ఎవరూ ఊహించని విధంగా తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో రేవతి, కుమారుడు శ్రీతేజ్ ఊపిరాడక అపస్మారక స్థితిలోకి వెళ్లారు. దీన్ని గమనించిన పోలీసులు ఆమెకు సీపీఆర్ చేసినా లాభం లేకపోయింది. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయిందని వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో విషాదాన్ని నింపింది. మహిళ మృతిపై ‘పుష్ప’ టీమ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. మృతురాలి కుటుంబానికి అండగా నిలబడతామని ప్రకటించింది.

## కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుంది

కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలం గాణను దోచుకుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్నారు.ప్రజాపాలన పండుగలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. లక్షల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన మీకు ప్రజలు మళ్లీ అధికారం ఇస్తారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ చెబుతున్నారని, కానీ రాజీవ్ గాంధీ, ఆయన కుటుంబం చేసిన త్యాగం తెలుసా? అని ప్రశ్నించారు. వారి కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిందన్నారు. తెలంగాణ కోసం కేటీఆర్ చేసిన త్యాగం ఏమిటో చెప్పాలని నిలదీశారు. భూములు, నిధులు, నియామకాల పేరుతో కేసీఆర్ కుటుంబం అడ్డంగా దోచుకుందని ధ్వజమెత్తారు.

## రేపు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం

:బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎల్లుండి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులతో ఆయన సమావేశమవుతారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఈ సమావేశం జరగనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు.

### ఏం విగ్రహమంటూ కేటీఆర్ ఆగ్రహం

సచివాలయంలో ఏర్పాటు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహమా? లేక కాంగ్రెస్ తల్లి విగ్రహమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడే ఉంటుందన్నారు. అలాగే రాజీవ్ గాంధీ విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడికే పంపిస్తామన్నారు.

## నెల్లూరులో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం

నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా మారు స్తామని మంత్రి నారాయణ చెప్పారు. వచ్చే ఏడాది మార్చిలోగా పార్కులు, సెంట్రల్ డివైడర్లను అందంగా ముస్తాబు చేస్తామని తెలిపారు. కొత్తగా 16 పార్కులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. నెల్లూరుకు చెందిన దాతల సహకారాన్ని కూడా తీసుకుంటామని... దాతలు పార్కులను దత్తత తీసుకోవాలని కోరారు. నగరంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఐదేళ్ల పాటు జగన్ అరాచక పాలన చేశారని, నియంతలా పాలించారని... జగన్ పాలనలో ప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారని నారాయణ అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

## విజయసాయిరెడ్డిపై క్రిమినల్ కేసు వేస్తా

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కులపి చ్చి ఉందంటూ విమర్శలు గుప్పిస్తున్న వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసా యి రెడ్డిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఆయన హెచ్చరించారు. మానవ విలువలు లేని వ్యక్తి విజయసాయి అని అన్నారు. జగన్ కు, విజయసాయిరెడ్డికి కుల పిచ్చి ఉందేమో కానీ, చంద్రబాబుకు లేదని చెప్పారు. విజయసాయిపై క్రిమినల్ కేసు వేస్తానని... ఆయనను జైలుకు పంపేంత వరకు వదలనని బుద్దా వెంకన్న అన్నారు. వ్యాపారవేత్తలను భయపెట్టి, బెదిరించి ఆస్తులు రాయించుకుంటారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టుకు సంబంధించిన వ్యవహారంపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఏపీకి 8 కేంద్రీయ విద్యాలయాలను కేటాయించిన కేంద్ర ప్రభుత్వం

దేశవ్యాప్తంగా కొత్తగా 85 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. ఇందులో ఏపీకి 8 కేంద్రీయ విద్యాలయాలను కేటాయించారు. రాష్ట్రంలో అనకాపల్లి, చిత్తూరు జిల్లా వలసపల్లె, సత్యసాయి జిల్లా పాలసముద్రం, గుంటూరు జిల్లా తాళ్లపల్లె, పల్నాడు జిల్లా రొంపిచెర్ల, కృష్ణా జిల్లా నందిగామ, ఏలూరు జిల్లా నూజివీడు, నంద్యాల జిల్లా డోన్ లో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలుగా కేంద్రీయ విద్యాలయాలకు పేరుంది. వీటిలో సీబీఎస్ఈ సిలబస్ తో బోధన ఉంటుంది. విద్యా ప్రమాణాల పరంగా కేంద్రీయ విద్యాలయాలు ఉన్నతస్థాయిలో ఉంటాయి.

# జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ లో 50% ఫీజు రాయితీ

● హర్షం వ్యక్తం చేసిన జర్నలిస్ట్ సంఘం నేత గంట్ల



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 06 :** విశాఖ జిల్లాలో అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50% రాయితీ కల్పించాలని పలు జర్నలిస్టు సంఘాలు చేసిన వినతి మేరకు కలెక్టర్ హరేంద్రప్రసాద్ స్పందించారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తరుల విడుదల పట్ల జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ నగర అధ్యక్షులు పి. నారాయణ, కార్యదర్శి శ్రీనివాసులు ప్రత్యేకంగా హర్షం తెలిపారు. అర్హులైన జర్నలిస్టులంత వారి పిల్లల ఫీజు విషయంలో ఈ రాయితీ ఉత్తర్వులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ధర్మసాగర్ లో ఘనంగా అంబేద్కర్ 68 వర్ధంతి .



**సీకే న్యూస్ డిసెంబర్ 6 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** ధర్మసాగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు శాంతి సాగర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయి అంటే దానికి కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తను భారతదేశంలో ప్రతి ఒక్కరికి సమానంగా ఉండి రాజ్యాంగాన్ని రచించడం జరిగినది . స్త్రీల హక్కుల కోసం పోరాడి వారికి వారి హక్కులు సాధించడం జరిగినది 18 సంవత్సరాల నిండిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు కావాలని ఓటు%బ% హక్కును సాధించడం జరిగినది కార్మికులకు 12 గంటల పని దినాన్ని ఎనిమిది ఎనిమిది గంటలకు తగ్గించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పుట్ట ప్రశాంత్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, హనుమకొండ మనోజ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వేలేరు, కొట్టే శంకర్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు,
ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు
సోంపల్లి సూరిబాబు, దామర సంజీవ, అరపెల్లి అనిల్, పోలుమారి సునీల్, నక్క రమేష్ ,పుట్టా నరేష్, మారపల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 06 :** ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్వీఎస్ ప్రకాష్ రెడ్డి సీనియర్ బిజెపి నాయకులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు భారతరత్న బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ తన జీవితాంతం అతడు బలహీన వర్గాలకు రాజ్యాంగ ఫలాలను అందేలా కృషి చేశారని. మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల బాబాసాహెబ్ కి జీవితాంతం అణచివేతకే గురి చేశారని. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టిన ప్రదేశాన్ని. విద్యాభ్యాసం చేసినటువంటి ప్రదేశాన్ని. పై చదువులు చదివినటువంటి యొక్క ఉన్నటువంటి ఇంటిని. దీక్ష భూమి చేపట్టినటువంటి స్థలాన్ని ఆయన భౌతిక కాయాన్ని ప్రదేశాన్ని ఇవన్నీ కలిపి పంచ తీర్థాలుగా పేరు పెట్టడం జరిగింది మన దేశ ప్రధాని మోడీ అని కొనియాడడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ మహిళా నాయకురాలు కూరాడ పావని. దక్షిణ నియోజకవర్గం సభ్యత కన్వీనర్ కొప్పాల రామ కుమార్ . బిజెపి నగర ఉపాధ్యక్షులు చొక్కాకుల రాంబాబు. మత్స్యకార నాయకురాలు చింతపల్లి ధనలక్ష్మి. మరియు సాయి నాగరాజు వెంకట్రావు కాలనీ పెద్దలు సింగంపల్లి తాతారావు. మొదలగు దళిత నాయకులు పాల్గొన్నారు.యొక్క కార్యక్రమం మండల అధ్యక్షులు దేవర చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగినది.

## యువత బాబా సాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 06 :** యువత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు.
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం 32వ వార్డు భీమ్ నగర్ లో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి కందుల నాగరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అక్కడ అంగన్వాడీ పిల్లలకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి,రక్షణ, నివాసం,భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు.
సమాజంలోని నిమ్నజాతి వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసే దిశ వైపు అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసినట్లు వివరించారు. అంబేద్కర్ కృషి వల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మ గౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి సురేష్ , జనార్దన్ , నూకరాజు , కాంతారావు , ఈశ్వరావు , కనకరాజు , పైడిచిట్టి , కుమారి , కందుల కేదార్నాథ్ , కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి భక్తులకు జీవిత చరిత్ర పుస్తకాలను అందచేసిన టీడీపీ సీనియర్ నాయకులు బొచ్చ రామి రెడ్డి



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 06 :** స్వామి మాలలు ధరించిన స్వామి భక్తులకు వివేకానంద సంస్థ వారు,3 రోజులుగా అల్పాహారాన్ని అందించడం జరిగింది, ఈ అల్పాహార పంపిణీలో టీడీపీ సీనియర్ నాయకులు రామిరెడ్డి స్వాములకు అల్పాహారం అందించి, అనంతరం అయ్యప్ప స్వామి పుస్తకాలను స్వాములకు అందించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ, వివేకానంద సంస్థ వారు ప్రతి సంవత్సరం స్వాములకు అల్పాహారం, బిక్షలను ఏర్పాటు చేయడం, కార్తీక మాస పూజలు, వృద్ధులను ఆధ్యాత్మిక యాత్రలకు తీసుకువెళ్లడం వంటి మంచి మంచి కార్యక్రమాలు చేస్తూ, ఇటు ఆధ్యాత్మికంగానూ, అటు సేవా రంగంలోనూ మంచి సేవలు అందిస్తున్న వివేకానంద సంస్థ వారిని ఆయన కొడియాడారు. అనంతరం గురుస్వాములకు శ్రీను స్వామికి, నాగేశ్వరరావు భవానికి, తాతాజీ భవానికి ఘనంగా సత్కారం చేసి, స్వాములు అందరికీ తాంబూలాలను అందించారు. ఈ కార్యక్రమంలో సూర్య నారాయణరెడ్డి స్వామి కోదండ స్వామి, టి. కృష్ణ సంస్థ అధ్యక్షులు అప్పారావు, సభ్యులు సిహెచ్ .పైడిరాజు , సత్తిబాబు పి .అప్పలకొండ సంస్థ సభ్యులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## హెచ్ పి వి వ్యాక్సిన్ తోనే క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టగలం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 06:** హ్యూమన్ పాపిలోమా వైరస్ వాక్సిన్ తోనే మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టగలమని కింగ్ జార్జ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద అన్నారు.చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా యూనిట్ సంయుక్తంగా కోటవీధి సమీపంలోని ఫిషర్ మెన్ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ఏర్పాటుచేసిన క్యాన్సర్ నియంత్రణ హెచ్. పి. వి. వ్యాక్సిన్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివానంద మాట్లాడుతూ 9 నుండి 14 ఏళ్ల లోపు వయస్సు ఉన్న జర్నలిస్టులకు చెందిన ఆడపిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయడం ఎంతో అవసరమని అన్నారు. 40 ఏళ్ల వరకు వ్యాక్సిన్ వేసుకోవచ్చని, గర్భిణీలు, అనారోగ్యంగా ఉన్నవారు వాక్సిన్ వేసుకో రాదన్నారు. భారతదేశంలో 25 శాతం మంది మహిళలు గర్భాశయ ముఖద్వార కాన్సర్తో చనిపోతున్నారని ఈ వ్యాక్సిన్ తోనే క్యాన్సర్ ను తరిమికొట్టగలమని చెప్పారు.ఈ వ్యాక్సిన్ పై అవగాహన పెంచుకోవాలని ఆరు నెలల తర్వాత మరో డోసు వేయించుకోవాలని తెలిపారు.హెచ్పీవీ వ్యాక్సిన్పై అన్ని వర్గాల్లోనూ అవగాహన ఉండాలని ముఖ్యంగా మీడియా ఈ విషయమై విస్తృత ప్రచారం చేసినట్లయితే సమాజానికి ఎంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ ఇప్పటికే హెచ్.పి.వి వైరస్ వ్యాక్సిన్ శిబిరాలు వరుసగా నిర్వహిస్తున్నామని జర్నలిస్టులకు చెందిన ఆడపిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయాలని నిర్ణయించి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామని చెప్పారు.14 ఏళ్ల దాటిన ఆడపిల్లలైతే మూడో డోస్ కూడా వేసుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. క్యాన్సర్ నియంత్రణ వ్యాక్సిన్ తోనే సాధ్యమన్నారు.జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ శిబిరాన్ని ఏర్పాటుచేసిన డాక్టర్ షిరీన్ రహమాన్ ను అభినందిస్తూ జర్నలిస్టుల పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయడం ముదావహమన్నారు.మున్ముందు మరిన్ని సమాజహిత కార్యక్రమాలు ఏపీడబ్ల్యూజేఎఫ్ నిర్వహిస్తుందని అందుకు ప్రతీ ఒక్కరి సహకారం అవసరం అన్నారు.ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శివానంద సహకారంతో జర్నలిస్టుల కోసం మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు.ఆసుపత్రి అభివృద్ధికి ఆయన ఎంతగానో శ్రమిస్తున్నారని ప్రశంసించారు. క్యాన్సర్ వ్యాక్సిన్ శిబిరం నిర్వహణకు సహకరించిన షిరీన్ రహమాన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశానికి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సీరం ఇన్స్టిట్యూట్ మేనేజర్ రాంరతన్ చైతన్య స్రవంతి ప్రతినిధులు రుకుయాభాను, ఉమ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.సుమారు 50మందికి పైగా జర్నలిస్టుల పిల్లలు ఈ వ్యాక్సిన్ వేయించుకొన్నారు.

## పోర్టు హాస్పిటల్ టెండర్ పేరుతో ఎవరు వచ్చినా అడ్డుకుంటాం

సిఐటియు అధ్యక్షులు జె. సత్యనారాయణ

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 06 :** పోర్టు హాస్పిటల్ టెండర్కు ఎవరు వచ్చినా కాళ్లు పెట్టనీయం అడ్డుకుంటామని, ఈరోజు నిరసన దీక్షలో సిఐటియు అధ్యక్షులు జె సత్యనారాయణ హెచ్చరించారు. పోర్టు హాస్పిటల్ను ప్రైవేటీకరించాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, పోర్టు హాస్పిటల్ వద్ద 67వ రోజు నిరసన దీక్ష కొనసాగింది. సత్యనారాయణ మాట్లాడుతూ, హాస్పిటల్ టెండర్కు వచ్చిన వారిని అడ్డుకోవాలని, తురిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ నిర్ణయం అనైతికమని, హాస్పిటల్ అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని, సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించడం అనర్థమని తెలిపారు. విశాఖపట్నం పోర్టు విశాఖ అభివృద్ధికి కీలకమని, ప్రతీ ఏటా మున్సిపాలిటీకి సగటున 65 కోట్ల రూపాయలు పన్నులు కడుతున్న పోర్టును ప్రైవేట్ వారికి ఇచ్చి ధారాదాతత్వం చేయడం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తుందని అన్నారు.



నవంబర్ 8వ తారీఖున టెండర్ ఓపెన్ చేస్తానని చెప్పి తర్వాత 18 వ తారీకు 28వ తారీకు, డిసెంబర్ 5 డిసెంబర్ 12 ఇలా వాయిదాలు వేస్తున్నారు. వాయిదాలు వేయడం కాదు పూర్తిగా టెండర్లు రద్దు చేయాలి. ఈ వాయిదాలు వేయడం కూడా కార్మిక వర్గ పోరాట ఫలితమే.పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్లు, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణయం అన్యాయమని, ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ కొనసాగితే, కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరించారు. అవసరమైతే పోర్టు చైర్మన్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు సైతం సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె. సత్యనారయణ, ఈశ్వరరావు, బి. లక్ష్మణరావు, రామలింగేశ్వర రావు, సి.హెచ్.త్రినాదరావు, కె.ఎస్ కుమార్ , శ్రీను, రాఘవులు,కెవిజయరావు, రెడ్డి ,నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి.

● తెలంగాణ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఆధ్వర్యంలో.
● మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీ సమక్షంలో.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 6.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో వలిగొండ మండలం ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో. రాష్ట్ర నాయకత్వం ఆదేశం మేరకు .తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు జోగు అంజన్న సమక్షంలో. ఆర్థికవేత్త. న్యాయ కోవిదుడు. భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర దారి. భారతరత్న. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి. పూలమాలవేసి 69వ వర్ధంతి నిర్వహించినారు. మీడియాతో. జోగు అంజన్న . గంధమల్ల మల్లమ్మ .శీలం స్వామి గంధమల్ల బాలయ్య. దండ మల్లికార్జున్. మల్లం వెంకటేశం. మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందు చూపు మేరకు అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందాలని. రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన మహానుభావులు. ఆయన ఆశయ సాధనాల కోసం మనం కొనసాగాలని మాట్లాడినారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పలుసం సత్తయ్య . కన్నెకంటి శ్రీనివాస్ చారి. కదిరెని స్వామి. మరగొని నరసింహ.

## వలిగొండలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ.వర్ధంతి.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 6.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో .భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మలిదశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మలిదశ ఉద్యమకారుడు సంఘీశెట్టి క్రిస్టఫర్.మాట్లాడుతూ. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగానే ఈనాడు తెలంగాణ రాష్ట్రనీ సాధించామన్నారు. అంబేద్కర్ లేనిదే తెలంగాణ రాష్ట్రం లేదన్నారు ఈ కార్యక్రమంలో మంటి రమేష్ రాపోలు కుమార్ మంటి లింగయ్య. జోగు యాదయ్య నకిరేకంటి నరసింహ తదితరులు పాల్గొన్నారు

# నాలెడ్జ్ హబ్గా ఏపీ





- డిప్ టెక్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ లో సీఎం చంద్రబాబు
- ప్రపంచంలోని నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారతీయులేనని వెల్లడి

సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 06: నాలెడ్జ్ హబ్ ఏపీ తయారవుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో యువత సమర్థులుగా మారుతున్నారని చెప్పారు. విదేశాల్లోని మన దేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారేనని తెలిపారు. ప్రపంచంలో నలుగురు ఐటీ ప్రొఫెషనల్స్లో ఒకరు భారతీయులేనని పేర్కొన్నారు విశాఖపట్నంలో నిర్వహించిన డీప్టెక్ ఇన్నోవేషన్ కాంక్లేవ్లో సీఎం ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడైనా సాంకేతికతపైనే చర్చ జరుగుతోంది. దీంతో అనేక నూతన మార్పులు వస్తున్నాయి. జీవితంలో అది ఓ భాగంగా మారింది. భారత్లో ఆధార్ సాంకేతికత అనుసంధానంతో అన్ని వివరాలు తెలుస్తున్నాయి. పేదరికాన్ని నిర్మిలించడమే తమ లక్ష్యమని చెప్పారు. ఉపాధి కల్పించే కంపెనీలకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. అన్ని రకాల విద్యా సంస్థలు ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతామని చంద్రబాబు తెలిపారు. 1995 లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశా. పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించాం. ఇప్పటి వరకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పనులు జరిగేవి. కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం. ఇక నుంచి ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్య విధానంతో ముందుకెళ్తాం. డీప్ టెక్నాలజీతోనూ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. పర్యాటక రంగంలోనూ కొత్త విధానాలు తీసుకొచ్చేలా ఆలోచనలు చేస్తున్నాం. ప్రస్తుతం డ్రోన్లు కూడా కీలకంగా మారాయి. వాటితోనూ అన్ని పనులు చేసుకునే పరిస్థితికి వచ్చాం. నదుల అనుసంధానంతో నీటి కొరత ఉండదు. ఆహార ఉత్పత్తులు, సరఫరాలో గ్లోబల్ హబ్ గా ఏపీ మార బోతోంది. అరకు కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉంది. రాష్ట్రానికి ఉన్న వనరుల్లో అధిక తీరప్రాంతం ఒకటి. పెట్టుబడులతో వస్తున్న వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. టెక్నాలజీ, విద్యుత్ రంగంలో సంస్కరణలు చేసిన ఘతన తమదేనని నాలెడ్జ్ హబ్ ఏపీ చెప్పారు. ప్రతి ఇంటిపై విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ప్రస్తుతం ఉందని పేర్కొన్నారు. కాగా, పారిశ్రామిక రంగాల్లో అత్యాధునిక మార్పుపై ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ను సీఎం సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్, డోలా వీరాంజనేయులు, కొల్లు రవీంద్ర, హెూంమంత్రి అనిత, కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. అంతకుముందు సీఎం చంద్రబాబు విశాఖ ఎన్టీఆర్ భవన్ ప్రజలను కలిశారు. వినతులు స్వీకరించారు. సమస్యలను పరిష్కరిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. కాగా, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు నివాళు లర్పించారు.

## ప్రశ్నిస్తే కేసులు నిలదీస్తే అరెస్టులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీరు

- కాంగ్రెస్ పార్టీ పై తీవ్రస్థాయిలో ఫైర్ అయిన ఒంటెద్దు నరసింహ రెడ్డి
- పచ్చటి పల్లెల్లో రాజకీయ రంగు పూలుముకుంటూ హత్యలా..?
- పాచ్య హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి
- టిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్చార్జి వంటెద్దు నరసింహారెడ్డి



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య డిసెంబర్ 06 మఠంపల్లి మండలం భీమ్లా తండా కు చెందినా పాచ్య హత్యను నిరసిస్తూ ఇది కాంగ్రెస్ పార్టీ హత్యగానే భావించాలని హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మఠంపల్లి మండల కేంద్రంలోని స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మన్యం శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇన్చార్జి నరసింహారెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ కేసులు నమోదు చేస్తూ రాక్షస ఆనందాన్ని పొందుతున్నారని

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల ప్రజలు రోడ్లపైకి ఎక్కి ధర్నాలు నిర్వహిస్తున్నారు. అవేవీ వీళ్ళకి కనిపించడం లేదని ప్రశ్నిస్తే కేసులు అడిగితే అరెస్టులు ఇది కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న సిద్ధాంతాలా అని ఎద్దేవా చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను నమ్ముకోలేదు పోలీసులనే నమ్ముకున్నాడని అందుకే స్వేచ్ఛగా ప్రజల మధ్యలో తిరగలేకపోతున్నారు

గతంలో సీఎం కేసీఆర్ పదేళ్లపాటు పరిపాలించినప్పుడు ఎక్కడా కూడా హత్యా రాజకీయాలు చేయలేదన్

పరిపాలన చేతకాక, అమాయక కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ, అది చాలాదన్నట్టుగా హత్యలకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాక్షస పాలనకు ప్రజలందరూ త్వరలోనే పాడె కడతారని

హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అడ్డు అదుపు లేకుండా అక్రమంగా ఇసుక,, మట్టి తరలింపు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని

నియోజకవర్గ వ్యాప్తంగా ఓ రెడ్ బుక్ ప్రారంభించడం జరుగుతుంది అని ప్రకటించారు.

ఎవరెవరు ఏమేమి వేధింపులకు గురి చేస్తున్నారో అందులో అన్ని లిఖితపూర్వకంగా రాయడం జరుగుతుందని హెచ్చరించారు.

పోలీసులు తమ డ్యూటీ తాము చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డ్యూటీ మీరు చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య డిసెంబర్ 06:మఠంపల్లి నుండి రఘునాథపాలెం మార్గ మధ్యలో కేబుల్ టీవీ ఆ పరేటర్ కరెంట్ స్తంభాలకు వైర్లని బిగిస్తుండగా ప్రమాద శాత్తు విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందాడని సమాచారం ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది




## అంబేద్కర్ ఆశయ సాధన కు కృషి చేయాలి-బోయ రామ్ చందర్



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) డిసెంబర్ 6:అంబేద్కర్ ఆశయ సాధన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామ్ చందర్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమావేశ మందిరం లో ఏమ్మార్పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నో అవమానాలు, అసమానతలు, అంటరాని తనం ఎదుర్కొని, తన జీవితాన్ని త్యాగం చేసి ఉన్న త చదువులు చదివి భారత రాజ్యాంగం రాసి భారత దేశంలో ని దళితుల కు, బడుగు బలహీన వర్గాల కు, మహిళలకు స్వేచ్ఛ, హక్కులు సాధించి పెట్టిన మహెూన్నత మైన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు ఊదరి వెంకటేష్ మహాజన్, నాయకులు చింతల సాయిలు, మాజీ ఎంపీటీసి బోయ ఇందిర సంజీవ, ఊదరి నర్సింహా, ఎర్ర శంకర్, కట్టెల లింగస్వామి, ఆరుట్ల లింగస్వామి, బర్రె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి 'ముస్లిం యువతి' వివాహానికి రోటరీ ఆర్థిక సహాయం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 06, నిరుపేద కుటుంబం కు చెందిన ముస్లిం యువతీ వివాహానికి రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆర్థిక సహకారం చేసింది. చర్ల గ్రామానికి చెందిన తస్లీమ్ ఫర్జాన్, జమాలుద్దీన్ ముస్లీమ్ దంపతుల కుమార్తె రిజ్వాన వివాహానికి సంబంధించి రోటరీ క్లబ్ భద్రాచలం రొటేరియన్స్ రూ. 18,000 ఆర్థిక సహకారం ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం భద్రాచలంలో జరిగిన ఓ కార్యక్రమంలో యువతి తల్లి ఫర్జానాకు నగదును అందజేశారు.

ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు దారా బాలాజీ, కార్యదర్శి నూకల విద్యాసాగర్, రోటి క్లబ్ మాజీ అధ్యక్షులు యశోద రాంబాబు, రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్, ప్రోగ్రాం చైర్మన్ రొటేరియన్ తోటమళ్ళ బాలయోగి,సభ్యులు బందు.నరసింహ రావు, వెంకటస్వామి, రజిని తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి.

- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళి
- బహుజన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలని ఉద్యమిస్తున్న ముందుకు వెళ్తున్న బీఎస్పీ పార్టీని ప్రజలు ఆదరించండి.
- బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల కమిటీ

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 06,బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండలం అధ్యక్షులు చల్లగుండ్ల సతీష్ చౌదరి ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ మరియు మహిళలు పేదలు వర్గాల ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారని వాటిని రాజ్యాంగబద్ధంగా ఓటు వినియోగించుకోవడం ద్వారా సర్వజనులు రాజకీయ అధికారాన్ని సాధించి వేల సంవత్సరాలుగా అనుభవిస్తున్న అణచివేతల నుంచి వివక్ష నుంచి విముక్తులయ్యే మార్గం పొందాలని అన్నారు దీనికి బహుజన్ సమాజ్ పార్టీ అండగా నిలుస్తుందని సర్వజనహితాయ సర్వజనసుఖాయ నినాదంతో బెహన్ మాయావతి గారి నాయకత్వంలో ముందుకెళ్తున్న బహుజన్ సమాజ్ పార్టీ నీ ఆదరించడం ద్వారా బలోపేతం చేయడం ద్వారా నాయకత్వం తీసుకోవడం ద్వారా సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆ దిశగా ప్రజలందరూ ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, పాత్రికేయులు చెన్న మోహన్, విద్యార్థి ఉద్యమ నాయకుడు కొట్టే నవీన్ తదితరులు పాల్గొన్నారు



## జివిఎంసి లో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి ఘన నివాళులర్పించిన నగర మేయర్, కమిషనర్



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 06: బడుగు బలహీన వర్గాల అభ్యుదాయానికి ఎంతో కృషి చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిరస్మరణీయుడని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ లతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వారి ఉన్నతకి ఎంతో కృషి చేసిన మహాత్ముడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని, ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఎందరికో స్ఫూర్తినిచ్చి భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని అభిప్రాయపడ్డారు.జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, అర్థశాస్త్రవేత్త, రాజకీయనేత, సంఘసంస్కర్త అని తెలిపారు. ఆయన అంటరానితనము కుల నిర్మూలన కొరకు ఎంతో కృషి చేశారని, ఆయన బాల్యంలో ఎన్నో అవమానాలు పడ్డారని, భారతదేశంలో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థితిలో ఉండాలనే ఉద్దేశంతో భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించారన్నారు. రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని ఉద్దేశంతో అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రచించారని కమిషనర్ తెలిపారు. అనంతరం డిప్యూటీ మేయర్, అదనపు కమిషనర్లు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యు.సి.డి-పిడి పి.ఎమ్.సత్యవేణి, డిపిఓ ఫణిరామ్, ఎగ్జామీనర్ ఆఫ్ అకౌంట్సు సి.వాసుదేవ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జామీనర్ ఆదినారాయణ, జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 06 : భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంటు జిల్లా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధ లక్ష్మీనారాయణ నాని , డాక్టర్ సుహాసిని ఆనంద్, పార్వతీపురం జిల్లా ఇన్చార్జి ఎస్ వి ఎస్ ప్రకాష్ రెడ్డి , అరకు జిల్లా ఇన్చార్జి పరశురామరాజు, విశాఖ పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం దానేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కే విజయ్ బాబు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాకేష్ చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పల రామ్ కుమార్, చొక్కాకుల రాంబాబు, తూర్పు నియోజకవర్గ కన్వీనర్ మురళీమోహన్ రాజు, తలాడి గిరిజ మొదలగురు పాల్గొన్నారు. సత్య కుమార్ మాట్లాడుతూ విద్యావేత్త, న్యాయవేత్త, ఈ దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు నివాళులు అర్పించడం జరుగుతుందని ఈ దేశంలో జయంతి వర్ధంతిలు ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్నటువంటి ఒకే ఒక్క నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల కాలంలో ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ వారు ఇచ్చిన స్ఫూర్తితోనే పనిచేయడం జరుగుతుంది అని వారు జన్మించిన వారు నడియాడిన వారు చదువుకున్న ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ వారు అందించిన ప్రజాస్వామ్యాన్ని ప్రజలందరికీ అందేలా చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

# సొసైటీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 06,** సొసైటీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ (టి సి డి సి ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ అధికారులు కేవలం పశువులకు వ్యాక్సినేషన్ ఇవ్వడం, వాటి సంఖ్య నమోదు చేయడం మాత్రమే కాకుండా పాడిపరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో గ్రామంలో ఎన్ని పశువులు ఉన్నవి పాడి పరిశ్రమలు నెలకొల్పితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది అనే ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. అజోల్ల పెంపకం, పశుగ్రాసం పెంపకం పై దృష్టి సారించి వృద్ధి చేయడానికి కృషి చేయాలని ఆయన అన్నారు.డిసిసిబి మరియు నాబార్డ్ వారి సహకారంతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.

మత్స్య శాఖ అధికారులు ఆసక్తిగల మహిళలకు చేపల పెంపకం పై శిక్షణ ఇవ్వడం మరియు నాబార్డ్ ద్వారా చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు రుణ సహాయం అందించవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న పండించే ప్రాంతాల్లో మొక్కజొన్న ఆకుల ద్వారా దానా తయారీ పరిశ్రమల స్థాపనకు ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు చేపల పెంపకం మరియు దానా తయారీ పరిశ్రమల పై అవగాహన కల్పించాలని అన్నారు. డిసిసిబి మరియు నాబార్డ్ తమ పరిధిలో నూతన ఆలోచనలను పెంపొందించడంతో పాటు నూతన పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.

జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుల క్రింద పత్తి విత్తనాల నుండి ఆయిల్ సేకరణ పరిశ్రమ, చేపల దాన తయారీ పరిశ్రమ, పాడి పరిశ్రమ మరియు కమ్యూనిటీ పశువుల షెడ్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖ అధికారులు జిల్లాలో 150 చేపల పెంపకం యూనిట్ లో స్థాపనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సొసైటీల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ (నాబార్డ్ )మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాధికార పోరాటం.

- ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 06,**
అంబేద్కర్ స్ఫూర్తితో బహుజనుల కు రాజ్యాధికారం దక్కే వరకు పోరాడుతామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కామేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజ స్థాపకుడు, బహుజన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ గొప్ప ఆర్థిక వేత్త, న్యాయకో విధుడనీ, అంటరానితనం, కులవివక్షల పై అలుపెరుగని పోరు చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగానికి ముందు మనువాద సమాజంలో స్వేచ్ఛగా మంచినీళ్ళు కూడా తాగే పరిస్థితి లేని, మనుషులుగా గుర్తింపు లేని వర్గాల ప్రజలను రాజ్యాధికారం వైపు నడిపించడం కోసం, ఉన్నతమైన పదవులలో ఉంచడంకోసం తాను నిలువునా కొవ్వత్తిలా కరుగుతూ అణగారిన వర్గాలను అధికారంలో ఉంచడం కోసం ఓటు హక్కు సాధించి మన విలువను పెంచిన మహనీయుడని, తన చదువును,జీవితాన్ని పూర్తిగా అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధికి అంకితం చేశారని, ఆయన రచించిన భారత రాజ్యాంగం ఈ దేశ ప్రజలకు రక్షాకవచమని, రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని, ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిధాయకమన్నారు. ఆయన ఆశయాలను సాధించడం, ఆయన ఆలోచనా విధానాన్ని అందరికీ తెలియజేయడం ద్వారా సమాజంలో మార్పును తేవడం మన కర్తవ్యం అని అన్నారు.నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, వినయ్, కనకరాజు, ఈసం మురళి, బన్నీ తదితరులు పాల్గొన్నారు

## నియోజక వర్గ అభివృద్దే నా ధ్యేయం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అత్యాధునిక పద్ధతుల్లో హుజుర్ నగర్ బస్ స్టాండ్ నిర్మాణం చేపడుతాం
- మంత్రి పొన్నం ప్రభాకర్





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య డిసెంబర్ 06:**ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా హుజుర్ నగర్ బస్ స్టాండ్ ను తీర్చిదిద్దుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రతినిత్యం వహిస్తున్న హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలకు మంత్రులు విచ్చేసి మాట్లాడుతూ 40ఏండ్ల క్రితం కట్టిన బస్ స్టాండ్ ను పునర్నిర్మాణం చేస్తామనిఅదనపు ఫ్లట్ పామ్, షాపింగ్ కాంప్లెక్స్, బస్ స్టాండ్ ముందు పెట్రోల్ బంక్ నిర్మాణాలను చేపడుతామని హుజుర్ నగర్ బస్ స్టాండ్ కు రోజుకు 170 బస్సులు వస్తున్నాయి మరిన్ని బస్సు సౌకర్యాలు పెంచేలా ప్రణాళికలు చేస్తాం
ఉచిత బస్ తో 60లక్షల మంది ప్రయాణం చేస్తుంటే వాటిలో మహిళలే 36లక్షల మంది ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు ఏడాది పాలనలో మహాలక్ష్మి పథకం ప్రారంభించిన నాటి నుండి కోటి, 16లక్షల మంది మహిళలు ప్రయాణం చేశారు.రూ.4వేల కోట్లు విడుదల చేసింది భవిష్యత్ లో 116కోట్ల మంది మహిళలు ప్రయాణం చేసిన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశాం 10ఏండ్లలో ఒక్క కొత్త బస్సు లేదు
కాంగ్రెస్ అధికారం వచ్చాక ఆర్టీసీ బస్సు లాభాల బాటలో పయనిస్తోంది.
ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించం త్వరలోనే బస్ స్టాండ్ నిర్మాణా పనులను ప్రారంభిస్తాం బస్సుల రాకపోకలు ఇబ్బందులు లేకుండా 50ఏండ్ల వరకు ఇబ్బందులు లేకుండా అధునాతన పద్ధతులతో బస్ స్టాండ్ నిర్మాణం చేస్తామని అన్నారు.

## 100 వసంతాల ఉత్సవాలు విజయవంతం చేయండి-సిపిఐ

కరపత్రం ఆవిష్కరణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 6.**
వలిగొండ మండల కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతాల ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భావంచి నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుంది అని అన్నారు.భారత దేశంలోనే మొదటిసారిగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి దాదాపు 4500 మంది తెలంగాణ గడ్డ కొరకు అమరులై హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులది అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్, నాయకులు బొడిగ సుదర్శన్, మని మద్దె స్వామి, నవీన్,నరేష్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళులు.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం బూర్గంపహాడ్ ప్రతినిధి (షౌకత్ అలి) డిసెంబర్ 6.**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా బూర్గం పహాడ్ మండలంలోని రెడ్డిపాలెం లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది .ఈ సందర్భంగా ఎం.ఆర్ పి ఎస్ ,ఎం.ఇ.యఫ్. ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దేపంగి.రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎం .ఎస్. పి జిల్లా అధ్యక్షుడు దేపంగి. రమణయ్య ఐ టి సి ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు మిరియాల నరసింహారావు ,మాజీ ఎంపీటీసీ భూపల్లి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద నాగరాజు ,బి.ఆర్.ఎస్ .ఎస్సీ సెల్ నాయకులు దేవదాసు సాలయ్య చెక్క నర్సయ్య,యం. ఆర్ .పి .యస్.సినియర్ నాయకులు మిరియాల ముసలయ్య,ఐ.టి.సి.యం.ఇ.యఫ్.నాయకులు చెక్క వెంకటేశ్వర్లు,దేపంగి రామకృష్ణ,దేపంగి నర్సింహారావు చెక్కా వెంకటేశ్వర్లు రామకృష్ణ దీపాంగి నరసింహారావు మరియు మహిళా నాయకురాలు బూసిపాక జయ రాజకీయ ,కుల ,ప్రజా సంఘాల నాయకులు దేశ ప్రగతికి డాక్టర్ అంబేద్కర్ గారు చేసిన సేవలు దేశంలోని బడుగు బలహీన మైనారిటీ వర్గాలకు అతను చేసిన సేవలు ఎనలేని తెలుపుతూ ఆయనకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గ్రామ ప్రజలు కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించారు.

## కనకమహాలక్ష్మిని దర్శించుకున్న వాసుపల్లి కుటుంబం

- జనంలోకి జగన్ విజయవంతం కావాలి
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 06** : దక్షిణ నియోజకవర్గం బురుజుపేటలోవెలిసిన ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి స్వహస్తాలతో ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నారు. మార్గశిర మాసోత్సవాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ప్రతి ఏటా అమ్మవారికి మార్గశిర మాసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారన్నారు. విశాఖను చల్లని చూపులతో కాపాడే కనకమహాలక్ష్మి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు, పార్టీకి అండగా సంక్రాంతి అనంతరం శ్రీకారం చుట్టిన "జనంలోకి జగన్" కార్యక్రమం విజయవంతం కావాలని అమ్మవారిని ప్రార్థించారు. అలాగే జగనన్న కుటుంబానికి, దక్షిణ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు అమ్మవారి కరుణాకటాక్షం కలిగి ఉండాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు. వాసుపల్లి గణేష్ కుమార్ సతీమణి ఉషారాణి, పెద్ద కుమారుడు సూర్య, సౌందర్య రాశి దంపతులు, చిన్న కుమారుడు సాకేత్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత కత్తి బాలకృష్ణ ఆధ్వర్యంలో...

దూదేకుల మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు కి ఘన సన్మానం

**సికే న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 6,**పినపాక నియోజకవర్గం ఏడుళ్ల బయ్యారం గ్రామంలో ఎస్సీ కాలనీలో బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా

పినపాక మండల నాయకులు సోంపల్లి తిరుపతి ఆధ్వర్యంలో దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం కు ఘనమైన సన్మానం నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ భారతదేశానికి సువిశాలమైన సంపన్నమైన సర్వసత్వక సర్వభామ రాజ్యాధికార హక్కులను కల్పించారని హక్కులని ప్రతి ఒక్కరూ సమానమైన అనుభవించాలని ఆయన భారత రాజ్యాంగంలో పొందపరిచారని భావితరాల భవిష్యత్తుకు ఆయన ఎన్నో బాటలను తన మేధస్సుతో వేశారని వాటిని అందిపుచ్చుకొని యువత ముందుకు సాగాలని అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో కులాలకు సమానమైన ప్రాతిపదిక కల్పించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ ఫలాలను ఆయన అందించారని భారతదేశ సరైన వ్యవస్థ అని ఆయన కొనియాడారు. వెనకబడిన కులాలకు భారత రాజ్యాంగంలో ఫలాలను అందించిన ఘనుడని సోంపల్లి తిరుపతి కొనియాడారు. ఈ కార్యక్రమంలో దూదేకుల ముస్లిం మైనారిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కి అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

కత్తి బాలకృష్ణ ప్రముఖ అభ్యుదయ వాది అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత ఎల్లిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు ఇసంపల్లి శ్రీను

గ్రామపంచాయతీ సిబ్బంది సతీష్, కొండారెడ్డి, కొమ్మెట గోవిందరెడ్డి,
ఎస్సీ కాలనీ గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన

- బి ఆర్ఎస్ నియోజక వర్గ ఇన్చార్జి
- ఒంటెద్దు నర్సింహారెడ్డి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య డిసెంబర్ 06**
న్యాయ కోవిదుడు, రాజ నీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఆర్థికవేత్త, అంటరానితనంపై అలుపెరుగని పోరు చేసిన భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా మఠంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఒంటెద్దు నరసింహారెడ్డి మఠంపల్లి మండల బి ఆర్ఎస్ నాయకులు కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.
ఇట్టి కార్యక్రమంలో ఒంటెద్దు నర్షింహారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని, ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో శాంతి, అహింసా మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, అట్టి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చే విధంగా ప్రభుత్వాన్ని ప్రతిపక్షంగా మనం ఎప్పుడు ప్రశ్నిస్తూ ఉండాలని, బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి పథంలో ముందుకు నడిచినప్పుడే అంబేద్కర్ ఆశయాలు పూర్తిగా నెరవేరుతాయని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు కొప్పుల సైదిరెడ్డి జక్కుల నాగేశ్వరరావు డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి , మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచి, ఎంపీటీసీ, ఉపసర్పంచ్లు, అన్ని విభాగాల కమిటీల నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మహేష్ యాదవ్



**వేములపల్లి సీకే న్యూస్ డిసెంబర్ 6** :వేములపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా చల్లా మహేష్ యాదవ్ ఎన్నికయ్యారు. ఇటీవల వెలువడిన యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల్లో ఆయన గెలుపొందారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ... తన విజయానికి తోడ్పడిన నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్, వేములపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు వెనుక నాయకుల సహకారం కార్యకర్తల త్యాగాలను కొనియాడారు. యువత సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. పలువురు మహేష్ యాదవ్ కు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# పిల్లల సంరక్షణ మన అందరి భాద్యత.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.
- జిల్లా బాలల సంరక్షణ యూనిట్ డి సి పి యు సమావేశం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 06,** జిల్లా బాలల సంరక్షణ యూనిట్ (డి సి పి యు) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కోళ్ల ఫామ్స్, ఇటుక బట్టీలు మరియు షాపింగ్ మాల్ లో తదితర అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మణుగూరు లో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రం కి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్రంలో కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటు కు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరు లో ఉన్న బాలల సంరక్షణ గృహమును సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు మరియు వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై వారంలోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తాము అన్నారు.

సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్య పై శ్రద్ధ చూపించాలని, ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారుల ను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థినిల హాజరు పర్యవేక్షించాలని ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో అట్టి విద్యార్థినిల ను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా అని విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని, పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు.

జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి, జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు.

చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదుల ను జిల్లా, మండల మరియు గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు మరియు వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయ్యారా, ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా అని అడిగి,విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్ లది మరియు హాస్టల్ వార్డెన్ లదే అని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా,బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసిత గ్రామాలు కొత్త కొండాపురం, కొత్త కొమ్ముగూడెంలలో సింగరేణి మొక్కల పంపిణీ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మణుగూరు ఓసి ప్రాజెక్ట్ అధికారి బి. శ్రీనివాసచారి



**సి కె న్యూస్ పినపాక నియోజకవర్గం, డిసెంబర్ 6:**సింగరేణి పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి భూ నిర్వాసిత గ్రామాలైన కొత్త కొండాపురం, కొత్త కొమ్ముగూడెం గ్రామాలలో సింగరేణి పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో వివిధ రకాల రెండు వందల పండ్ల మొక్కల పంపిణీ చేశారు. జిఎం దుర్గం రామచందర్ ఆదేశానుసారం సింగరేణి పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో రెండు గ్రామాలలో గ్రామస్తులకు కొబ్బరి, మామిడి, జామ, పనస,నిమ్మ, బత్తాయి, సపోటా ఉచిత పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమానికి మణుగూరు ఓసి ప్రాజెక్ట్ అధికారి బి శ్రీనివాసచారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యం అని పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తే ఎంతటి విపత్తులు సంభవిస్తాయో కరోనా లాంటి మహమ్మారికి ప్రపంచవ్యాప్తంగా మానవాళి దాని ప్రభావానికి గురైందని చిగురుటాకుల వణికిందని ఇప్పటికీ ఆ ఘటనలు మర్చిపోలేమని అన్నారు. సింగరేణి పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో మణుగూరు ప్రాంతంలో అనేక రకాల పండ్ల పూల మొక్కలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని ఎంతటి ఖర్చుకైనా వెనకాడకుండా ప్రతి సంవత్సరం నిరంతరాయంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని ఆయన తెలిపారు. పూలు పండ్ల మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని ఆయన గ్రామస్తులను కోరారు. సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి భూ నిర్వాసిత ప్రభావిత గ్రామాలలో వీలైనంత మేరకు త్వరలోనే ఓ ఆర్ వాటర్ ప్లాంట్లు, సోలార్ విద్యుత్ లైట్లు, పర్యావరణహిత టాయిలెట్లు అందజేయునట్లు సబికుల హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఓసి మేనేజర్ బి. రాజేశ్వరరావు, ఏరియా పర్యావరణ అధికారి జె శ్రీనివాస్, మణుగూరు మున్సిపల్ సిబ్బంది అంబాజీ మధు,పొన్నం వేణు, పర్యావరణ విభాగం సిబ్బంది సతీష్, విజయ్ సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా కొత్త కొండాపురం గ్రామ పెద్దలు కాటబోయిన నరేష్, అర్జయ్య, కోటయ్య, సీతారాములు, సత్యం, శ్రీకాంత్,సంధ్య, సరోజిని,కొత్త కొమ్ముగూడెం గ్రామ పెద్దలు సున్నం మల్లయ్య, నాగేశ్వరరావు, కుమారి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



**పెబ్బేరు డిసెంబర్05 (సి కే న్యూస్)**పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రత్యేక అధికారి ఎంపీడీవో రవీందర్,ఏఈ కార్తీక్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ రామకోటి, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ డైరెక్టర్ రామకోటి, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య మాట్లాడుతూ...ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో ఎన్.ఆర్ ఈజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నూతన భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.మండలంలోని ప్రతి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని వారన్నారు.ప్రతి గ్రామ పంచాయతీకి పరిపాలన పరంగా సిబ్బంది ఉండేందుకుగాను భవనం ఉండాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నూతన భవనాలు నిర్మించనున్నారని వారు అన్నారు.కార్యక్రమంలో నాయకులు బాపనపల్లి రమేష్,గొడుగు పెద్ద ఎల్లస్వామి,చిన్న కిష్టన్న,వేణు రెడ్డి,రాజశేఖర్,రాంపోగు ఆంజనేయులు,ధారపోగు వెంకటేష్, కటికల బీసన్న,దాది శేఖర్,ప్రకాష్,రామాంజనేయులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం కురుమ ఎన్నిక. .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 6.** తెలంగాణ యూత్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నికల నిర్వహించడం జరిగింది .

ఈ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా వలిగొండ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన దయ్యాల శ్రీశైలం కురుమ గెలుపొందినారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలు జిల్లాలోని ప్రతి గడపగడపకు చేరే విధంగా కృషి చేస్తానని.

నా ఎన్నికకు సహకరించిన కార్యకర్తలకు జిల్లా నాయకులకు మండల నాయకులకు .ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ మాట్లాడినారు.

## దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ





- రత్న ప్రభాకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నుండి వీల్ చైర్లు పంపిణీ
- పంపిణీ చేసిన ట్రస్ట్ చైర్మన్ గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి

**పెంట్లవెల్లి డిసెంబర్ 6 (సీకే న్యూస్):**కొల్లాపూర్ నియోజక వర్గం మండల పరిధిలోని మాచి నేని పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి తన భర్త అకాల మరణం తర్వాత స్థాపింప బడ్డ రత్న ప్రభాకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి వివిధ రకాల ప్రజా సేవల్లో భాగంగా శు క్రవారం ఆయన ఐదవ వర్ధంతిని పురస్కరించుకొని కొల్లాపూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన వికలాంగులకు ఉచితంగా వీల్ చైర్ల ను, స్టిక్స్, పలు పరికరాలను, పంపిణీ చేశారు. అలాగే పలు స్కూళ్ల లో విద్యార్థులకు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలన్న ఆలోచనతో చెస్, క్యారమ్స్, వంటి ఆట వస్తువులు పాఠశాలలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ అంకిత భావంతో ప్రజాసేవలో పాల్గొని వివిధ రకాల సేవలను అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న తనకు ఎంతో గర్వంగా ఉందని భావోద్వేగంతో అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు ప్రజలు ట్రస్ట్ పై ప్రశంసలతో హర్ష వ్యక్తం చేశారు. మండల ఎంఈఓ ఇమ్మానియేల్ అగ్ర స్వామి పుట్ట పాక రాము కారంగి నరసింహ చంటి నల్ల వెల్లి రాముడు తదితరుల తో పాటు అదేవిధంగా వికలాంగులు రత్న ప్రభాకర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖలో హొంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయం. - పోలీస్ కమిషనర్.



ఘనంగా 62వ హొంగార్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 06,**పోలీసు శాఖలో హొంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. 62వ హొంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎంఏ ఫంక్షన్ హాలులో వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హాజరయ్యారు. ముందుగా ఎస్పీ శాంతి కపోతాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హొంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. వరదలు సంభవించినపుడు, ఎన్నికల సమయంలో మరియు రోజువారీ విధులలో హొంగార్డ్ ఆఫీసర్స్ అంకిత భావంతో సేవలందిస్తున్నారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడం తో పాటు పొరుగు రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతల ను నిబద్ధతతో నిర్వహించా రని వారి సేవలను కొనియాడారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని వారికి సూచించారు. హొంగార్డ్స్ ఆఫీసర్స్ యొక్క సంక్షేమాని కి అన్ని వేళలా ముందుంటామని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు.త్వరలో పదవి విరమణ చెందుతున్న 09 మంది హొంగార్డ్స్ ఆఫీసర్స్కు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు.అదేవిధంగా విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 06 గురికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది.హొమ్గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వారితో కలిసి ఎస్పీ గారు ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,సీఐలు సంజీవ్ కుమార్, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, సురేష్,టి. కరుణాకర్, ఇంద్రాసేనారెడ్డి, ఆర్ఐలు హొమ్ గార్డ్స్ ఇంచార్జి ఆర్ఐ నరసింహారావు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఆపరేషన్స్ ఆర్ఐ రవి మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దేశానికే దిక్సూచి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వల్లేపోగు వెంకటేశ్వర్లు




**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 6,**అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దేశానికే దిక్సూచి అయ్యిందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతిని సందర్భంగా ఎల్చిరెడ్డిపల్లి కాలనీలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని కొనియాడారు. స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వల్లేపోగు పోగు నాగేశ్వరరావు, అంబేద్కర్ యూత్ కమిటీ సెక్రెటరీ కొప్పుల సాగర్, కమిటీ సభ్యులు సత్రరపల్లి సారయ్య, కొప్పుల కళ్యాణ్, ఈసంపల్లి సంతోష్, ఈసంపల్లి హరీష్, మణికపూరి నాగేష్, కాళ్ళ సతీష్, కొప్పుల సతీష్, కొప్పుల ప్రశాంతు, జిలకర విగ్నేష్, సురేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**పెబ్బేరు డిసెంబర్05 (సి కే న్యూస్)**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన వరి సన్నరకాలకు 500 రూపాయల బోనస్ పథకం ద్వారా పెబ్బేరు మున్సిపాలిటీలో అధిక వరి సాగుచేసిన రైతు ఎల్లారెడ్డికి అందిన బోనస్ 1,70,000(ఒకలక్ష డెబ్బై వేలు),అధిక మొత్తంలో అతని ఖాతాలో పడటంతో ఎల్లారెడ్డి రైతును పెబ్బేరు మార్కెట్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.అనంతరం రైతు ఎల్లారెడ్డి మాట్లాడుతూ...రైతును రాజును చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బోనస్ పథకం రైతులకు ఎంతో మేలుచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఎస్సి సెల్ మాజీ అధ్యక్షులు రాజశేఖర్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,సత్యనారాయణ,జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,బీసీ సెల్ నాయకులు రాములు యాదవ్,మైనార్టీ నాయకులు షకీల్, మండలం సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి,వినయ్,రాము,నరేష్ నాయుడు,వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసర ప్రాంతాలలో గంజాయి అక్రమ రవాణా మార్గాలపై సీఐ రేవతమ్మ తనిఖీలు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 06 :** తుహిన్ సిన్హా ఐపీఎస్ మరియు డీఎస్పీ నర్సీపట్నం మోహన్ రావు ఆదేశాల మేరకు నర్సీపట్నం రూరల్ సర్కిల్ సిఐ రేవతమ్మ మరియు గోల్కొండ ఎస్సై ఆధ్వర్యంలో గోల్కొండ , డౌవునూరు, కేడీపేట , భీమవరం చెక్ పోస్ట్ ల నందు మరియు వాటి పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యక్రమాలు మరియు గంజాయి అక్రమ రవాణా మార్గాలపై సాంకేతిక పరిజ్ఞానం డ్రోన్ల ద్వారా మరియు నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించి గంజాయి అక్రమ రవాణా మార్గాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయడమైనది.

## హమాలీ కూలిపనులను అడ్డుకోవడం మానవత్వం కాదు

- రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి
- అర్హత లేని వారికి పని కల్పించాలని కాంట్రాక్టర్ పై ఒత్తిడి చేస్తున్న సీఐటీయూ అధ్యక్షుడు యర్రా శ్రీకాంత్ పై చర్యలు తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో ఎఫ్.సి.ఐ గోడాం హమాలీల ఆవేదన




**సికే న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, డిసెంబర్ 6 :** ఖమ్మం నగరంలోని ఎఫ్.సి.ఐ గోదాంలో గత 15 సంవత్సరాలుగా హమాలీ కూలీలుగా పనిచేస్తున్నామని, మాకు పని దొరకకుండా సి.ఐ.టి.యు నాయకులు అడ్డుకుంటున్నారని ఇది మానవత్వం కాదని, రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి, హమాలీల మధ్య గొడవలు సృష్టించి అన్యాయం చేస్తున్నారని ఎఫ్.సి.ఐ గోడం హమాలీలు ఆవేదనను వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఖమ్మంలోని ఎప్.సి.ఐ లో కాంట్రాక్టు, కూలీలుగా గత 15 సంవత్సరాలుగా పనిచేయుచున్నామన్నారు. ఐ.ఎన్.టి.యు.సి ట్రేడ్ యూనియన్ లో అనుబంధంగా ఉంటున్నామన్నారు. సదరు కాంట్రాక్టర్ అందరితో పాటు మాకు కూడా పనులు కల్పిస్తున్నాడని అక్కసుతో అతనిపై కక్ష కట్టి సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షుడు యర్రా శ్రీకాంత్ అర్హతలేని 30మందిని పనిలోకి తీసుకోవాలని అతనిపై ఒత్తిడి చేస్తున్నాడని ఆరోపించారు. అదేవిధంగా పనిచేస్తున్న మాకు దిగుమతులు జరగకుండా ఐ.ఎన్.టి.యు.సి, సి.ఐ.టి.యు ల మధ్య గొడవలు సృష్టిస్తూ లారీలను వేరే గోడానికి మళ్ళిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి ఆటంకం కలిగించే విధంగా నిత్యం టెంటు వేసి ధర్నాలు చేసి కాంట్రాక్టర్ ను పనిచేయకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట ఎక్కడా లేని రేట్లు ఒప్పుకోమని ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ విషయంలో ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్, సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు యర్రా శ్రీకాంత్ ఆధ్వర్యంలో సమావేశం జరిగి తీర్మానం చేసుకున్నప్పటికీ దానికి కట్టుబడి ఉండకుండా బయటికు వచ్చి కాంట్రాక్టర్, హమాలీలు, కూలీల మధ్య విభేదాలు సృష్టించి మాకు అన్యాయం చేస్తున్న యర్రా శ్రీకాంత్ పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎల్ది సురేష్, రంజిత్, వీరబాబు, వీరేష్, ఏడుకొండలు, మురళీకృష్ణ, కాంట్రాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి నిర్వాసిత గ్రామాలు కొత్త కొండాపురం, కొత్త కొమ్ముగూడెం లలో సింగరేణి మొక్కల పంపిణీ.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మణుగూరు ఓసి ప్రాజెక్ట్ అధికారి బి శ్రీనివాసచారి.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 06,** సింగరేణి పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి భూ నిర్వాసిత గ్రామాలైన కొత్త కొండాపురం, కొత్త కొమ్ముగూడెం గ్రామాలలో సింగరేణి పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో వివిధ రకాల రెండు వందల పండ్ల మొక్కల పంపిణీ చేశారు. జిఎం దుర్గం రామచందర్ ఆదేశానుసారం సింగరేణి పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో రెండు గ్రామాలలో గ్రామస్తులకు కొబ్బరి, మామిడి, జామ, పనస,నిమ్మ, బత్తాయి, సపోటా ఉచిత పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమాని కి మణుగూరు ఓసి ప్రాజెక్ట్ అధికారి బి శ్రీనివాస చారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యం అని పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తే ఎంతటి విపత్తులు సంభవిస్తాయో కరోనా లాంటి మహమ్మారికి ప్రపంచవ్యాప్తంగా మానవాళి దాని ప్రభావానికి గురైందని చిగురుటాకుల వణికిందని ఇప్పటికీ ఆ ఘటనలు మర్చిపోలేమని అన్నారు. సింగరేణి పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో మణుగూరు ప్రాంతంలో అనేక రకాల పండ్ల పూల మొక్కలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని ఎంతటి ఖర్చుకైనా వెనకాడకుండా ప్రతి సంవత్సరం నిరంతరాయంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని ఆయన తెలిపారు. పూలు పండ్ల మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని ఆయన గ్రామస్తులను కోరారు. సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి భూ నిర్వాసిత ప్రభావిత గ్రామాలలో వీలైనంత మేరకు త్వరలోనే ఓ ఆర్ వాటర్ ప్లాంట్లు, సోలార్ విద్యుత్ లైట్లు, పర్యావరణహిత టాయిలెట్లు అందజేయునట్లు సభికుల హర్షద్వారాల మధ్య ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఓసి మేనేజర్ బి రాజేశ్వరరావు, ఏరియా పర్యావరణ అధికారి జె శ్రీనివాస్, మణుగూరు మున్సిపల్ సిబ్బంది అంబాజీ మధు,పొన్నం వేణు, పర్యావరణ విభాగం సిబ్బంది సతీష్, విజయ్ సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా కొత్త కొండాపురం గ్రామ పెద్దలు కాటబోయిన నరేష్, అర్జయ్య, కోటయ్య, సీతారాములు, సత్యం, శ్రీకాంత్,సంధ్య, సరోజిని,కొత్త కొమ్ముగూడెం గ్రామ పెద్దలు సున్నం మల్లయ్య, నాగేశ్వరరావు, కుమారి,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పాత బస్టాండ్ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తాం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మంత్రులు ఉత్తమ్, పొన్నంలకు బోకే ఇచ్చి స్వాగతం పలికిన
- ముస్లిం మత పెద్దలు

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06:**హుజూర్ నగర్ పట్టణంలోని కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ పునరుద్ధరణ నిర్మాణ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీ. ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు హుజూర్నగర్ ముస్లిం మత పెద్దలు బొకేలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని కోర్టు పరిధిలో ఉన్న పాత బస్టాండ్ సమస్య అనేక సంవత్సరాలుగా వివాదంలో ఉండటంతో ముస్లిం మైనార్టీ నాయకులకు టి పి సి సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, ముస్లిం మైనార్టీల పక్షాన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏమీ అబ్దుల్ మజీద్ కలిసి దీర్ఘకాలికంగా వక్ఫ్ బోర్డు ఆధీనంలో పెండింగ్లో ఉన్నటువంటి పాత బస్టాండ్ సమస్యను మీ ఆధ్వర్యంలో త్వరగాతిన పరిష్కరించాలని విన్నవించడం జరిగింది. గతంలో కూడా హుజూర్ నగర్ నియోజకవర్గ ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి చేసింది మంత్రి ఉత్తమ్ గారేనని ఇప్పుడు కూడా ఈ సమస్యను తమ ద్వారానే పరిష్కరించి ముస్లిం మైనార్టీలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది.



## ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి...!



- సిఐటియు కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి....
- బందు విజయవంతం కొరకు సిఐటియు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 06,**మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడ్డ నేపథ్యంలో ఆటో కార్మికులకు కూడా ప్రభుత్వం అండగా నిలవాలని సిఐటియు పట్టణ కన్ను ఎంబీ నర్సారెడ్డి కోరారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నేడు జరిగే ఆటోల బంద్ విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ఆటో స్టాండ్ ల వద్ద ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులను ఉద్దేశించి సీఐటీయూ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటోలు కిరాయిలు సరిగా లేక అనేక ఇబ్బందులు పడుతూ ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో పేరుతో ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆటో కార్మికులకు సంవత్సరానికి 12,000 ఇస్తామని హామీ ఇచ్చింది గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయినప్పటికీ ఆ హామీని నేటి వరకు నెరవేర్చలేదని విమర్శించారు. అంతేకాకుండా ఆటో కార్మికులకు ఎన్నో ఏళ్లుగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్ని సంఘాలు ,జేఏసీ,గా ఆందోళన పోరాటాలు చేసిన ఆనాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గాని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గానీ వెల్ఫేర్ బోర్డు హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. ఇప్పటికైనా పాలకులు చిత్తశుద్ధితో వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడానికి కృషి చేయడం లేదని అన్నారు. నెలలో 30 రోజులు ఆటో నడిపిన కనీసం ఇన్సూరెన్స్ బ్రేక్ చేయించుకోవడానికి కూడా సరిపోయే కిరాయిలు రావడం లేదని తెలిపారు. ఆటో కార్మికుల సమస్యల పై ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ అధికారులు ప్రభుత్వ అధికారులు ఆటో కార్మికుల బాధలను సమస్యలను అర్థం చేసుకొని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని అలాగే ప్రజలు కూడా అర్థం చేసుకొని ఈ బందుకు సహకరించాలని నర్సారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు, సంతోష్, లక్ష్మణ్ ,రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై సంపూర్ణ అవగాహన కల్పించాలి..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- దరఖాస్తుల విచారణ ప్రక్రియ ప్రారంభించాలి.. కలెక్టర్
- ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిశంబర్ -6:**ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై క్షేత్ర స్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగేలా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి జిల్లాకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ అందిందని, లాగిన్ ఐడీలు ఇచ్చారని తెలిపారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపిడివో లు, ఎంపిఓ లు, ఏపీవో లు, మునిసిపల్ కమిషనర్ల కు శిక్షణ ఇచ్చి, వారి ద్వారా పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులకు శిక్షణ ఏర్పాట్లు చేయాలన్నారు.
జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం క్రింద స్వీకరించిన దరఖాస్తుల్లో 357869 దరఖాస్తులు ఇండ్ల నిమిత్తం వచ్చినట్లు, ఇందులో అత్యధికంగా ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 53990 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ అన్నారు. రోజుకు ఒక అధికారిచే కనీసం 40 దరఖాస్తుల పరిశీలన లక్ష్యంగా చేపట్టి, ఈ నెల 20 లోగా దరఖాస్తుల విచారణ పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు.
ఈ సమీక్షలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్వో రాజేశ్వరి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి...

**జిల్లా సహకార అధికారి గంగాధర్**
**ధాన్య కొనుగోలు కేంద్ర తనిఖీ చేసిన సహకార అధికారి**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్- 6:**ధాన్య కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా సహకార అధికారి గంగాధర్ అన్నారు. శుక్రవారం సహకార అధికారి, ముదిగొండ మండలం మేడిపల్లి, సింగరేణి మండలం విశ్వనాధపల్లి గ్రామాల్లో పిఏసీఎస్ ల ద్వారా ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్లు పరిశీలించి, ఇంతవరకు ఎంత మంది రైతుల వద్ద ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంతమందికి చెల్లింపులు చేసింది, రోజువారి కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడి, సమస్యల గురించి అడిగారు. చెత్త, తాలు లేకుండా, శుభ్రంగా ఆరబెట్టి తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని రైతులకు అవగాహన కల్పించారు. కొనుగోలు ధాన్యాన్ని 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.



## సెల్ - మార్ట్ ను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మల యుగంధర్.



**సికె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం నగరంలో స్థానిక 43 డివిజన్ నెహ్రూ నగర్ లో మహా సెల్ మార్ట్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శ్రీ డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి క్వాలిటీ మెయింటైన్ చేస్తూ వ్యాపారంలో ప్రజల మనసు గెలుచుకోవాలని అన్నారు . దినదినాభివృద్ధి చెందుతూ ఖమ్మం పట్టణంలోనే మొదటి స్థానంలో వ్యాపారాన్ని నిలబెట్టాలని షాప్ యజమానులు షేక్ మోసిన్ ఆశీర్వదించారు . వ్యాపారస్తులకి ఎప్పుడూ అందుబాటులో ఉంటాను అని అన్నారు . ఈ కార్యక్రమంలో
43 డివిజన్ కార్పొరేటర్ బిజీ క్లైమేట్ , దండ .పుల్లయ్య , షేక్ మదర్ , కంపాటి వెంకన్న , సురేష్ బాబు చౌదరి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌస్ , షేక్ మౌలానా , రాజా , షేక్ నాగుల్ మీరా , మహమ్మద్ ఫరీద్ బాబా , షేక్ బోధన్ సాబ్ , షేక్ అఫ్జల్ , షేక్ మహారాజ్ , షేక్ అబ్దుల్ , రసూల్ , షేక్ మాజీ , ఎండి షబ్బీర్ , పట్టణ నాయకులు షేక్ తాజుద్దీన్ , షేక్ అబ్దుల్ రెహమాన్ , మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## ఆర్థిక సహాయం అందించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"**
ములుగు జిల్లా మంగపేట మండలంలోని బుచ్చంపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిగొండ యకంతం గారి వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది అదేవిధంగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, ములుగు జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు,హ్యూమన్ రైట్స్ చైర్మన్ బండ్ల జగన్ మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్రెడ్డి,సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి వీరస్వామి,బాసరికారి హరికృష్ణ, కొండల్ రెడ్డి, రాచకొండ సోమయ్య, మండల యూత్ గౌరవ అధ్యక్షులు జంగం భానుచందర్,పల్లె శోభన్ బాబు,యుగంధర్ రెడ్డి, నక్క శీను,తదితరులు పాల్గొన్నారు.....

# రాజీ మార్గమే రాజ మార్గం.. రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ టి. రాజగోపాల్
- ఈ నెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి
- జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్- 4**
రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ టి. రాజగోపాల్ అన్నారు. బుధవారం జిల్లా కోర్ట్ లోని న్యాయ సేవాధికార సంస్థ హాల్లో ఈ నెల 14న చేపట్టబోయే జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు.
కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.
గత లోక్ అదాలత్ ద్వారా జిల్లాలో 10712 కేసులు పరిష్కరించి, రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని వివిధ కోర్టుల్లో 6277 కేసులు గుర్తించామని, ఇంకా కేసులు గుర్తించి, గత లోక్ అదాలత్ కంటే ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ నెల 14న వివిధ కోర్టుల్లో లోక్ అదాలత్ ప్రత్యేక బెంచ్ లు ఏర్పాటుచేస్తామన్నారు.
క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.
లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.
ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నెరేళ్ల శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం దసిలి పట్టు పరిశ్రమలో - పరిశుభ్రత కరువు

- "విషపురుగులకు అడ్డాగా మారిన పట్టు కార్యాలయ ప్రాంగణం."
- "పేరుకే సిబ్బంది.. గాలికి వదిలేసిన పట్టు పరిశ్రమ."
- "పలు రకాల కార్యకలాపాలకు అడ్డగా మారిన పట్టు కార్యాలయం"
- "పట్టు పరిశ్రమలో ఉన్న ఫర్నిచర్ చోరీకి గురవుతున్నాయని స్థానిక ప్రజ ఆరోపణ"




**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"**ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండల కేంద్రంలోని ఎడ్జెర్లపల్లి ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న దసిలి పట్టు పరిశ్రమ కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల, పట్టు పరిశ్రమ ఉపకేంద్ర కార్యాలయం విషపురుగులకు అడ్డగా మారింది. విష పురుగుల తోటే కాకుండా పట్టు కార్యాలయంలో ఉన్నటువంటి చెత్త చెదారమునికి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు నెలకొంటున్నాయి.. మరియు పట్టు పరిశ్రమ కార్యాలయ ప్రాంగణంలోని ఫెన్సింగ్ కాంచను సైతం తొలగించి ప్రభుత్వ భూమి కబ్జా కి గురవుతుంది. ఇదే విషయమై పలుమార్లు స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడంతో కబ్జాదారులకి ఇదే అవకాశం గా మారింది.. ఇకనైనా ప్రభుత్వ అధికారులు దసిలి ఉత్పత్తి కేంద్రంపై శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు..

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్

- దళిత నాయకులు మామిడి ఆంతోని
- ఘనంగా డా ,,బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి అర్ అంబేద్కర్ అని దళిత నాయకులు మామిడి ఆంతోని అన్నారు.మఠంపల్లి మండల కేంద్రంలోని దళిత వాడలో మాల మహానాడు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీ పెద్దలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితంచేశారని రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తిగా నిలిచారని అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్తగా న్యాయ నిపుణులుగా రాజకీయవేత్తగా దళిత జాతి సంక్షేమం, స్వేచ్ఛ కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు పాల్గొన్నారు

## నా భర్త పానుగోతు పాచుని పథకం ప్రకారం కావలనే చంపారు

- దోషులను కఠినంగా శిక్షించాలి
- మృతుని భార్య గంగా మునేశ్వరి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06:**నా భర్త అయిన పానుగోతు పాచుని అతి దారుణంగా ఉద్దేశపూర్వకంగా పథకం ప్రకారం కావాలనే కొందరు వ్యక్తులు హత్య చేశారని మృతుని భార్య గంగా మునీశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలకు వెళితే
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం మఠం పల్లి మండలం భీమ్లా తండా కు చెందిన పానుగోతు పాచు అనే యువకుడికి భార్య ఇద్దరూ ఆడపిల్లలు ఉన్నారు. భార్యకి చిన్న వయసులోనే భర్తను కోల్పోవడంతో భార్య కన్నీరు మున్నీరు అవుతున్న తీరుకు అక్కడ ఉన్న గ్రామస్తులను సైతం కంటతడి పెట్టించింది. స్థానికులు తల్లిదండ్రులు,భార్య తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మఠంపల్లి మండలంలోని సుల్తాన్పురం తండా సమీపంలో పానుగోతు పాచు లారీ డి ఓ కోసం భీమ్లా తండా నుంచిమోటార్ సైకిల్ పై అతని భార్యతో కలిసి పొలం దగ్గర అతని భార్యను దింపిన కొంత సేపటికి కూత వేటు దూరంలో అరుపులు కేకలు విని పరిగెత్తి వెళ్లిన భార్య అక్కడ భర్త ను కొంతమంది వ్యక్తులు అతికిరాతకంగా చంపి భర్తను రోడ్డు పక్కన పడేసి దుండగులు పారిపోయారు అని మృతుని భార్య గంగ తెలిపారు.భార్య కి మృతుడు లారీ యూనియన్ అసోసియేషన్ గురించి నాకు గత మూడు,నాలుగు రోజులుగా చంపుతామని ఆ వ్యక్తులు బెదిస్తున్నారు అని తెలిపినాడు.వాళ్లే నా భర్త పాచు ని చంపారని, మాకు అనుమానంగా ఉంది అని ఈ విషయంపై పోలీసులు సమగ్ర విచారణ చేసి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోని మాకు న్యాయం చేయాలని పాచు భార్య గంగ మునేశ్వరి మరియు కుటుంబ సభ్యులు కోరడం జరిగింది.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 65వ వర్ధంతి వేడుక

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం**
**కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్ కుమార్**

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:** కుషాయిగూడ బస్ డిపో వద్ద ప్రపంచ మేధావి భారతరత్న బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ 68 వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగినది.
డిపో మేనేజర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవి.
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు గుర్తు చేస్తూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ (డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గా కూడా పిలవబడిన) ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిఇతను కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి.,లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడు. మొదట్లో న్యాయవాదిగా,అధ్యాపకుడిగాఆర్థికవేత్తగా పని చేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడు. 1956 లో ఇతను బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారని ఈ సందర్భంగా తెలిపారు. అంబెద్కర్ కుల మతాలకు అతీతంగా సేవలు డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుంది. అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు,పెల్లుబుకుతూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుషాయిగూడ బస్ డిపో మేనేజర్ మహేష్ కుమార్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ శ్ ఆనంద్ రావు, అసిస్టెంట్ మేనేజర్ మెకానికల్ వ్యాస్, బిసి వెల్ఫేర్ ప్రెసిడెంట్ ఉపేందర్, తాజా మాజీ వెల్ఫేర్ సభ్యులు నరసింహారావు, సుధా, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సాజిత్, డిపో గ్యారేజ్ సిబ్బంది గ్యారేజ్ సెక్రెటరీ రవీందర్, అసోసియేషన్ ప్రెసిడెంట్ సుతారి గూడెం చక్ర మోహన్, సెక్రెటరీ ఆట పండరి, పబ్లిసిటీ సెక్రటరీ ప్రభాకర్,అసోసియేషన్ స్టేట్ సెక్రెటరీ గౌడ రవికిరణ్, ట్రెజరర్ అంగులూరి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ నల్క శ్రీను ,వైఫ్ ప్రెసిడెంట్ గడ్డం తిరుపతి, దొప్పలపూడి సుగుణాకర్, మాజీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వంగూరి హరీష్, ఉద్యోగులు పాల్గొన్నారు









## సామాజిక సర్వే ఆన్లైన్ లో పినపాక నెంబర్ వన్

- ఆన్లైన్ చేసే సిబ్బంది కృషి మరవలేనిదన్న తాసిల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గ డిసెంబర్ 6,**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి, కుల గణన సర్వే వివరాల ఆన్లైన్ ప్రక్రియ లో జిల్లాలోనే పినపాక నెంబర్ వన్ గా నిలిచిందని పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. రైతు వేదికలు ఏర్పాటుచేసిన సర్వే సెంటర్లో సిబ్బందిని అభినందించారు. సర్వే ద్వారా ఎన్యుమరేటర్లు సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్ చేయడం కోసం ఏర్పాటుచేసిన రైతు వేదిక వద్ద ఎంఈఓ నాగయ్య,డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య, రెవెన్యూ సిబ్బంది ఇతర అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్ చేసినట్టు తెలియజేశారు. ఆన్లైన్లో ఎటువంటి తప్పులు దొరలకుండా ముందుగానే అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లుగా వారు తెలియజేశారు. కంప్యూటర్ ఆపరేటర్లు, సెక్రటరీలు ఆన్లైన్ విధానంలో సహకరించిన తీరును కొనియాడారు.

## క్యాన్సర్ తో బాధపడుతున్న జీకే ఫౌండేషన్ ఆర్థిక సాయం




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 06** : గౌరీ వీధి, వేంకటేశ్వర మెట్టలో నివసిస్తున్న పితాని మరియ అను మహిళ క్యాన్సర్ తో బాధపడుతుంది(ట్రీట్మెంట్ మరియు మహాత్మా గాంధీ కాన్సర్ హాస్పిటల్ ) ప్రతీ నెల లాగే ఈ నెల కూడా 1000/- చొప్పున వారి కుటుంబానికి ఆర్థికంగా జీకే ఫౌండేషన్ తరపున ఇవ్వడం జరిగింది. ఈ నెల అందించిన 57వ చెక్కు ఇవ్వడం జరిగింది. మొత్తం 57 వేలు కావున, సాహయం చేయాలి అనుకునే దాతలు ముందుకు వచ్చి ఫౌండేషన్ సభ్యులను సంప్రదించాలి అని కోరుకుంటున్నాం.

## అశ్వాపురంలో టిజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ప్రారంభం








**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం, డిసెంబర్ 6,**మణుగూరు ఆర్టీసీ డిపో పరిధిలోని అశ్వాపురం మండల కేంద్రంలో కాలనీ గేటు ఎదురుగా టిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ పాయింట్ ను శుక్రవారం ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం ఏటీఎం రామారావు ప్రారంభించారు. అశ్వాపురం లాజిస్టిక్స్ పాయింట్ నుంచి తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు పార్సిల్స్, కవర్స్ పచ్చి సరుకును వేగంగా భద్రంగా మరియు అతి తక్కువ ధరలలో పంపించుకోవచ్చని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లోని ముఖ్యమైన పట్టణాలకు మరియు మహారాష్ట్ర, బెంగళూరుకు తమ విలువైన పార్సల్స్ పంపుకోవచ్చు అని తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో హోమ్ డెలివరీ సౌకర్యం కలదని కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం ఎటిఎం రామారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సేల్స్ టీం లీడర్ కే.హరివర్మ, ఎగ్జిక్యూటివ్స్ బి హనుమ, బి.రవికుమార్, ఏజెంట్: శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.
పార్సల్స్ పంపుటకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 9951781268,

## మార్చి 1 నుంచే ఇంటర్మీడియట్ పరీక్షలు

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ (షౌకత్ అలి):డిసెంబర్ 06**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు వచ్చే ఏడాది - మార్చి1 న ఇంటర్మీ డియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి, ఇంటర్మీడియట్ విద్య మండలి పరీక్షల షెడ్యూల్ ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపింది,ఇంటర్ విద్యార్థుల ఉత్తీర్ణత పెంచేందుకు విద్యాశాఖ ఈసారి ప్రత్యేక దృష్టి సారించింది.ఇంటర్ వార్షిక పరీక్షలకు మూడు నెలల సమయం మాత్రమే ఉండటంతో ఇంటర్ బోర్డు 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తుంది. ఇంటర్ బోర్డు కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కృష్ణ ఆదిత్య ఈ మేరకు చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.రాష్ట్రంలో మొత్తం 428 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా.. ఆయా కాలేజీల ప్రిన్సిపాళ్లు, ఇంటర్ విద్యాశాఖ జిల్లా, నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోపలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ప్రస్తుత విద్యా సంవత్స రంలో అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జూనియర్, సీనియర్ ఇంటర్లకు కలిపి మొత్తం 1.80 లక్షల మంది విద్యా ర్థులు చదువుతున్నారు. అయితే, రాష్ట్రంలోని పలు కాలేజీల్లో విద్యార్థుల హాజరు సగం మందికి కూడా మించిలేదు. ఈ క్రమంలో గత మూడేళ్ల గణాంకాలను కృష్ణ ఆదిత్య పరిశీలించారు.2023లో ఫస్టియర్లో 40 శాతం మంది విద్యార్థులు మాత్ర మే పాసైనట్లు గుర్తించారు. దీంతో ఈ ఏడాది ఇంటర్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు గైర్హాజరవు తున్న విద్యార్థులను పాఠశాలకు రప్పించేం దుకు, వారి తల్లిదండ్రులను కళాశాలకు పిలిపించి మాట్లాడాలని ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు. రెండు, మూడుసార్లు పిలిచినా రాకుంటే వారి పేర్లను తొలగించాలని సూచించారు. చదువులో ప్రతి విద్యార్థి స్థాయిని అంచనా వేయాలని, వెనకబడిన వారిని గుర్తించి, ఎన్ని ప్రత్యేక తరగతులు తీసుకుంటే మిగిలిన విద్యార్థులతో సమానంగా తయారవుతారో అంచనా వేయాలని సూచించారు. డిసెంబరు నెలాఖరుకు సిలబస్ పూర్తి చేయాలి. ఈ మేరకు లెక్చరర్లు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని ఆదేశించారు.